నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
4 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# తెలంగాణ తీర్పుతో
# సిట్టింగ్‌ల్లో టెన్షన్



**సూర్యప్రతినిధి,ఒంగోలు**

తెలంగాణ ఎన్నికల ఫలితాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అధికార పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలలో టెన్షన్ మొదలైంది. అవినీతి, పెత్తందారి తనం, ఎమ్మెల్యేలను నియంత్రించే వ్యవస్థ లేకపోవడం, నిరుద్యోగ సమస్యతో సతమతమైన తెలంగాణ ప్రజలు సుమారు దశాబ్దకాలం తరువాత బిఆర్ఎస్‌ను గద్దెను దించాయి. ఇదే పరిస్థితిని రాష్ట్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న తరుణంలో మరో కొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాము కూడా తెలంగాణలోని సిట్టింగ్‌ల మాదిరిగా ఓటమి చవిచూడాల్సి వస్తుందేమో అనే భయం జిల్లాలోని సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో భయం మొదలైంది. 2019 ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు మద్దతు పలికి అధికంగా స్థానాలల్లో గెలుపొందేలా కృషిచేశారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనకు, పార్టీకి తేడా లేని విధంగా వైకాపా ప్రభుత్వ పనితీరు మారింది. ఈ క్రమంలో ప్రతిపక్ష నేతగా గత ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయకపోవడం ప్రజలలో తీవ్ర

**మిగతా 3లో**

**కొంప ముంచిన బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత, ఎమ్మెల్యేల నియంతృత్వం**

**అదే పరిస్థితిలో ఉమ్మడి ప్రకాశంలో అధికార పార్టీ సిట్టింగ్‌లు**

**సిట్టింగ్ ఎమ్మెల్యేలకు చుట్టుకోనున్న మితిమీరిన అవినీతి**

**అక్రమాలకు అడ్డాగా క్యాంపు కార్యాలయాలు**

**ప్రజలకు దూరంగా క్యాంపు కార్యాలయాల్లోనే అధికారులు**

**తెలంగాణ సిట్టింగ్ ఎమ్మెల్యేల కొంప ముంచిన క్యాంపు కార్యాలయాలు**

**ఉమ్మడి ప్రకాశంలోను అదే పరిస్థితి కొనసాగనుందా?**

# ముందే తేల్చిన 'పోల్ పల్స్'

**బిఆర్ఎస్, కాంగ్రెస్ గెలుపు స్థానాలను కచ్చితంగా తెలిపిన పోల్‌పల్స్**

**ఆరు నెలలుగా ట్రాక్ చేసిన పోల్‌పల్స్ హెడ్ వడ్లమూడి భూపాల్**







**సూర్యప్రతినిధి, ఒంగోలు**

తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాల పరిస్థితిని పోల్ పల్స్ ముందుగానే తెలిపింది. గత నెల 30న తెలంగాణలో పోలింగ్ ముగిసిన తరువాత ఎగ్జిట్ పోల్స్

**మిగతా 3లో**





# తీరంలో తుఫాన్ అలజడి

**ఎగిసిపడుతున్న అలలు, ఒడ్డుకు చేరిన పడవలు**

**పునరావాస కేంద్రాలుగా తుఫాన్ షెల్టర్, పాఠశాలలు**

**ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా యంత్రాంగం చర్యలు**

**భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్**

కొత్తపట్నం, ఒంగోలు, మేజర్ న్యూస్ : తుఫాను సమయంలో ప్రజలెవరూ, ముఖ్యంగా తీర ప్రాంత గ్రామస్తులు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ సూచించారు. ఆదివారం ఆయన కొత్తపట్నం మండలంలో పర్యటించి తుఫాను దృష్ట్యా స్థానిక అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. తీర ప్రాంతంలోని మత్స్యకారులతోనూ, వారి కుటుంబ సభ్యులతోనూ కలెక్టర్ మాట్లాడారు. సోమ, మంగళ వారాలలో తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా తీర ప్రాంతంలోని తుఫాన్ షెల్టర్ కేంద్రాలలోనూ, పాఠశాలలోనూ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తీర ప్రాంతంలోని 19 గ్రామాలలో పూరిళ్లు, ప్రమాదకర స్థితిలోని పురాతన ఇళ్లలో ఉంటున్న ప్రజలను ఈ కేంద్రానికి తరలించేలా అధికారులు ఏర్పాట్లు చేశారని, అక్కడ అవసరమైన భోజనం, తాగు నీటి వసతులు కల్పిస్తున్నట్లు

**మిగతా 3లో**

## వైకాపా వార్డు మెంబర్‌తో సహా
## తెదేపాలోకి 40 కుటుంబాలు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: అర్ధవీడు మండలం గన్నేపల్లె గ్రామానికి చెందిన 3వ వార్డు మెంబర్‌తో సహా 40 కుటుంబాలు తెదేపా ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ చిన్న మౌలాలి, 3వ వార్డుమెంబర్ ఫక్రుద్దీన్, సైదులు, హుస్సేన్, షేక్ పెద్దమౌళి, షేక్ కరిముల్లా, షేక్ హిమామ్‌సా, షేక్ కలాం, గుడిపాటి వెంకటయ్య, బెత్తం బాబు, బేతం రాంబాబు, మామిళ్ళ గంగారాజు, సంజీవుల రామయ్య, మండ్ల బైరెడ్డి, నాగుల పెద్దగుండు పాల్గొన్నారు.

లక్ష్మీ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్
లక్ష్మీ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ 10 సంవత్సరములు పూర్తి చేసుకుని 11వ సంవత్సరములోనికి అడుగుపెడుతున్న శుభ సంధర్భమున , ఇన్ని సంవత్సరములు మా మీద నమ్మకం ఉంచి మా ఎదుగుదలకు సహకరించిన పేషెంట్ మహాశయులకు శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక ధన్యవాదములు...
ప్రకాశం జిల్లాలోనే మొట్టమొదటి సారిగా
కంప్లీట్ న్యూరో కేర్ సెంటర్
• న్యూరాలజి • న్యూరో రేడియాలజి
• న్యూరో సర్జరి • న్యూరో ఆప్తమాలజి
• న్యూరో సైకియాట్రి • న్యూరో పాథాలజి







లక్ష్మీ హాస్పిటల్ అంటే న్యూరో కేర్ | న్యూరో కేర్ అంటే లక్ష్మీ హాస్పిటల్
11 వ వార్షికోత్సవ సందర్భముగా
CALL YOUR DOCTOR
ప్రోగ్రామ్ ను స్టార్ట్ చేస్తున్నాము.
ప్రతి రోజు సాయంత్రం (ఆదివారం తప్ప)
సా॥ 06: 00 గం॥ నుండి 08 : 00 గంటల వరకు
ఆడియో లేదా వీడియో ఫోన్ కాల్ ద్వార సంప్రదించవచ్చు.
PH : 9100011868 | రామనగర్, 6 వ లైన్ - ఒంగోలు

## తుఫాన్ కారణంగా సూర్యలంక కు రాకపోకలు నిషేధం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మించింగ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సూర్యలంకకు రాకపోకలు నిషేధం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం భారీ తుఫానుగా పరిణమించి, బాపట్ల పరిసర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల సూర్యలంక కు రాకపోకలు నిషేధించారు. ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు. బీచ్ కి వెళ్లే వారిని వెనక్కు పంపారు. ఈ నెల 5 వ తేదీ వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉండవచ్చని సమాచారం.

## నేడు స్పందన రద్దు ప్రజలు రావద్దు

**- జిల్లా కలెక్టర్**



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో తుఫాను నేపథ్యంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లాలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సోమవారం కలెక్టరేట్ లో జరగవలసిన స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి రావద్దని చెప్పారు. జిల్లాలో తుఫాను నేపథ్యంలో ఈనెల 4,5 తేదీల్లో పాఠశాలలకు, మరియు కళాశాలకు శలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించినట్లు కలెక్టర్ తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరం



రేపల్లె, మేజర్‌న్యూస్: తీర ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ సుఖవాసి బసవయ్య ఆర్థిక సాయం అందించటం అభినందనీయం అని రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ అధ్యక్షులు ఎంఎం సక్సేనా అన్నారు. పట్టణంలోని వీరవల్ల కోటయ్య ఫంక్షన్ హాల్లో తీర ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సక్సేనా మాట్లాడుతూ డాక్టర్ బసవయ్య నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిచి ప్రజాభిమానాన్ని పొందారని అని కొనియాడారు. గత 20 సంవత్సరాలుగా నల్లూరుపాలెం గ్రామంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు డాక్టర్ సుఖవాసి బసవయ్యను ఘనంగా దుశ్శాలవాలతో సన్మానించారు. అనంతరం అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య నిపుణులు క్యాంపుకు వచ్చిన గ్రామీణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 175 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సుఖవాసి సతీష్ బాబు, డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, వేపూరి సాయేశ్వరరావు, పి.శివశంకర ప్రసాద్, మల్లెల రామచంద్ర రావు పాల్గొన్నారు.

## ఎగ్జిట్ పోల్స్‌కు అందని విధంగా ఫలితాలు



నగరం, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఘన విజయం సాధించి ఎగ్జిట్ పోల్స్‌కు అందని విధంగా ఫలితాలు సాధించిందిందని రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ గెలుపుతో మోదీ నాయకత్వా నికి ప్రజల ఆమోదంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 350 సీట్లు సాధించి మూడవ పర్యాయం బీజేపీ అధికారం లోకి వచ్చి భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# అంజుమాన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంజుమన్ కమిటీ అధ్వర్యంలో గుంటూరు వేదాంత హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలానీ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజుమన్ మసీదు ఆవరణలో ఆదివారం గుంటూరు వేదాంత హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు కోనా రఘుపతి విశిట్ట అతిథిగా డి.ఎస్.పి టి. వెంకటేశులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనా మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ఆధవర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభిన ందనీయమన్నారు. ఇదే వొరవడిని ప్రతి ఏటా కమిటీ అధ్వర్యంలో నిర్వహించాలన్నారు. అంజుమన్ కమిటీ పట్టణం లోని పేద ముస్లిం లకు అండగా ఉండటమే కాకుండా వారిని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంద న్నారు.అనంతరం డి.ఎస్.పి. టి. వెంకటేశులు మాట్లాడుతూ గుంటూరు వేదాంత హాస్పిటల్ ఒక పెద్ద హాస్పిటల్ అన్నారు. అటువంటి హాస్పిటల్ లోని వైదులందరూ బాపట్లలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.వేదాంత హాస్పిట ల్ ప్రముఖ వైద్యులు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చింతా రామకృష్ణ మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 300 మంది కి వైద్య పరీక్ష లు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరం లో కిడ్నీ , గుండె , యముకలు , జనరల్ ఫిజీషియన్ చిన్నపిల్లల కు సంబంధించిన వైద్య నిపుణులు పాల్గొన్నార న్నారు.అదే విధంగా గా వైద్య శిబిరంలో ఉచిత ఈ సి జి, బిపి,షుగర్ యముకల సాంద్రత పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్. జిలానీ , వేదాంత హాస్పిటల్ వైద్యులు తిరుమల నరేష్ , మంజుల శ్రీరామ్ , శ్రీనివాస్ పోలిశెట్టి, ఎండీ. అజ్మతుల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడిగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ ఆదివారం ఉదయం కొండుబోట్లవారి పాలెం లో పాల్గొన్నారు. ఈ క్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి మహిళలకు తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో లబ్దిచేకూరె పథకాల గురించి వివరించారు, ఆ పథకాలు యొక్క వివరాలు బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ యొక్క విజ్ఞప్తి పత్రం పై నమోదు చేసి వారికి అందించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం జనసేన సంకిర్ణ ప్రభుత్వం వచ్చాక గౌరవ అధినేత చంద్రబాబు నాయుడు అలాగే పవన్ కళ్యాణ్ ఇప్పుడు భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఇస్తున్న వాగ్దానాలు కచ్చితంగా అమలు చేస్తారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీతో బాపట్ల తెలుగుదేశం జెండా ఎగురుతుందని, కచ్చితంగా తెలుగుదేశం జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని, పేదలు రైతులు నిరుద్యోగుల కష్టాలు తిరుతాయని అన్నారు.ఈ సందర్భంగా నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ మహా శక్తి పథకంతో ప్రతి ఆడబిడ్డ జీవితంలో వెలుగులు నింపాలని, యువగళం పథకంతో నిరుద్యోగులకు అండగా ఉండి, రైతులు, అన్నదాతలకు చేయూతనివ్వాలి, ప్రతి పేదవాడి ఆదాయం కూడా రెట్టింపు అవ్వాలి,అనేదే చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ఆశయం అన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ,జనసేన పార్టీ నాయకులు,మొద్దుల ఏడుకొండలు, ఉమ్మారెడ్డి వెంకటేష్, మార్పు ప్రతాప్,బాలా కోటేశ్వర రావు , జీవన్,సరోజినీ , కందుల బాబు, నమన శ్యామ్ కుమార్ ,కందుల శ్రీనివాసరావు, మరియు తెలుగుదేశం పార్టీ ,జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు మిచాను తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుంది కనుక ఎవరు వరి కోత కోయరాదని మండల వ్యవసాయ శాఖ అధికారి వాగోలు బుష్ సూచించారు ఆదివారం మండల పరిధిలోని పిరటలంక చెన్నుపల్లి వారి పాలెం గంగడిపాలెం పంచాయతీ లోని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి సూచనలు సలహాలను అందజేశారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి రైతు పంటలు కోసి ఉంటే వెంటనే కుప్పన్న వేసుకోవాలని ఎవరైనా హార్వెస్ట్ ద్వారా పంట నూర్పిడి చేస్తే వెంటనే తడవకుండా ఉండేవిధంగా భద్రంగా కాపాడుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ప్రభాకర్ రావు సచివాలయ వ్యవసాయ శాఖ అధికారిని లావన్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు నందు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఐక్య సమితి గుర్తించి 30 నాలుగు సంవత్సరాల అవుతున్నది. దివ్యాంగుల హక్కులను కాపాడుకుంటూ దివ్యాంగులు అందరు కూడా ఐకమత్యంగా ఉండాలని రాజకీయ పార్టీలు దివ్యాంగుల హక్కులను కాలరాస్తూ ఉన్న దివ్యాంగుల అందరూ కూడా ఐకమత్యంగా ఉండి మనం ఒక హక్కులను కాపాడుకోవాలని గతంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమంలో దివ్యాంగులు వినతి పత్రం రూపంలో ఇచ్చి ఉంటే వాటి మనం ఒక ప్రభుత్వం రాగానే దివ్యాంగులకు గుర్తించి దివ్యాంగులు కావలసినవి ఇస్తామని తెలిపారు. దివ్యాంగులందరం కూడా ఐకమత్యంగా ఉండలని రాష్ట్రంలో ఉన్న నా ఒక్క దివ్యంగుల అన్నదమ్ముల అక్కచెల్లెళ్ళ పెద్దవారందరికీ కూడా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు గోగన ఆది శేషు.ఈ కార్యక్రమం లో ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు ,వీర్రాజు ,సుంకర శ్రీనివాసరావు. కుంచాల కోటిరెడ్డి పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకంగా మారి మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గుత్తికొండ లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 50 వసంతాల స్వర్ణోత్సవ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి, ఉపాధ్యాయ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మ నిస్తే ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేసి జీవితాన్ని ఇస్తా రని కొనియాడారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేప ట్టడం ద్వారా సమాజానికి భావి భారత పౌరులను అంది ంచవచ్చు అన్నారు. అలాంటి పవిత్రమైన వృత్తిలో కొన సాగుతున్న ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద బాత్రూంల వద్ద కాపలా ఉంచటం దుర్మార్గమన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు చేస్తుంటే అణచివేత చర్యలకు పాల్పడుతూ, మేమోలు ఇవ్వటం ఇళ్లకు వచ్చి నోటీసు ఇవ్వడం దుర్మార్గమన్నారు. సిపిఎస్ రద్దు కోరు తూ ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటం లను టిడిపి అధినాయకుడు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసు కువెళతామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చడంలో తమ పార్టీ ముందుంటుందన్నారు.ప్రస్తుత పార్టీ ఉపాధ్యాయులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వారి పట్ల వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధా నం చాలా దారుణం అన్నారు. చిన్నచిన్న కారణాల కు మెమోలు జారీ చేయడం అక్రమంగా బదిలీ చేయడం వైసిపి కక్షపూరిత విధానానికి నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయులు సమాజం నిర్మాణంలో వారు చేస్తున్న కృషి ఎంతో గర్వించదగినదని అలాంటి వారి పట్ల జగన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు అభ్యంతరకరంగా మారిందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ రెడ్డికి గట్టి బుద్ధి చెప్పి చంద్ర బాబును ముఖ్యమంత్రిగా చేసుకునేం దుకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు (జి.ఎస్) యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యా యులు సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.





# తీరంలో తుఫాన్ అలజడి

**మొదటి పేజీ తరువాయి** చెప్పా రు. మత్స్యకారులెవరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తీర ప్రాంతంలోని పరిస్థితిని రెవెన్యూ, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, మెరైన్ పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న సూచనలను పాటించాలని స్థానికులకు ఆయన సూచించారు. పడవలు, వలలు, ఇతర సామగ్రిని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి చెప్పారు. పూరిళ్ళలో ఉంటున్న ప్రజలకు ప్రభుత్వం ద్వారా పక్కా ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.

### పోలింగ్ కేంద్రం సందర్శన

దీనికి ముందుగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి బి. ఎల్.ఓ.లతో మాట్లాడి ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు, సవరణ కోసం దరఖాస్తులు వస్తున్న తీరును పరిశీలించారు. విధులలో నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని వారికి స్పష్టం చేశారు. 'వికసిత్ సంకల్ప భారత్ యాత్ర' కార్యక్రమంలో భాగంగా పల్లెపాలెంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోనూ కలెక్టర్ పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు.

### జిల్లాకు 2 ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు

తుఫాను హెచ్చరిక నేపథ్యంలో అవసరమైన సహాయక చర్యల్లో పాల్గొనటానికి రాష్ట్ర విపత్తుల స్పందన దళం ( ఎస్.డి.ఆర్.ఎఫ్.) నుంచి రెండు బృందాలు జిల్లాకు వచ్చాయి. వీరిలో 20 మందిని ఒంగోలులో, మరో 20 మందిని సింగరాయకొండ మండలం పాకలలో అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డిఓ విశ్వేశ్వరరావు, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రమణారావు, ఇతర అధికారులు ఉన్నారు.

# వేరుశనగ రైతుల్లో భయాందోళనలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని వేరుశనగ రైతుల్లో భయందోళనలు నెలకొన్నాయి. సముద్రతీర ప్రాంతంలోని అలగాయపాలెం, వాకా, టెంకాయ చెట్ల పాలెం, కొత్తపల్లి పాలెం, పాత పల్లిపాలెం గ్రామాల్లో రైతులు వేరు శనగ సాగు చేశారు. కొద్ది రోజుల క్రితమే వేరుశనగ విత్తులు నాటారు. ఇప్పుడు వేరుశనగ మొక్క దశలో ఉంది.భారీ వర్షాలు కురిసిన సమయాల్లో పల్లపు ప్రాంతాల్లోని వేరుశనగ పైర్లు నీట మునుగు తాయి.గతంలో పలుమార్లు ఇలాగే జరిగింది. తుఫాన్ ప్రభావం వల్ల సోమ,మంగళవారాల్లో భారీ గా వర్షాలు కురుస్తాయనే సమాచారం రావడంతో వేరుశనగ రైతులు బెంబేలెత్తుతున్నారు.

# సబ్ కలెక్టర్ శోభిక సుడిగాలి పర్యటన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీలో సబ్ కలెక్టర్ యస్.యస్.శోభిక తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని నాలుగు గ్రామ పంచాయితీల్లో పల్లపు ప్రాంత ప్రజలను అధికారు లు పునరావాస కేంద్రాలకు పంపారు. ఉలవపాడులోని కోటిరెడ్డి కుంట, వెంకారెడ్డి కంట, చాకిచర్ల గ్రామపంచాయతీలోని తూర్పు గిరిజన సంఘం, మన్నేటికోట పంచాయతీలోని తిరుపతి కుంట ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

రామాయపట్నం పంచాయతీలో పల్లపు ప్రాంత ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రానికి తరలించడానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో పల్లపు ప్రాంతాలను సబ్ కలెక్టర్, తహశీల్దార్ సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు.

ఆదివారం ఉదయం నుంచి మండలంలో తుఫాన్ ప్రభావం కొంత కనిపిస్తున్నప్పటికీ వర్షాలు కూడా స్వల్పంగానే కురుస్తున్నాయి. జల్లులు జల్లులుగా రోజంతా వర్షాలు కురుస్తున్నాయి. చలి వాతావరణ నెలకొంది. అప్పుడప్పుడు కొద్దిపాటి ఈదురు గాలులు వీస్తున్నాయి.



# మూడు రాష్ట్రాల్లో బిజేపి విజయం పట్ల హర్షం



కనిగిరి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ఘడ్‌లలో విజయం సాధించడం పట్ల కనిగిరి నియోజకవర్గం బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో ఆదివారం బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. 2024లో కూడా 300 పైగా పార్లమెంట్ సీట్లతో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానిగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు.తెలంగాణలో గణనీయంగా ఓట్ల శాతం పెంచామని తెలిపారు. సీఎం కెసిఆర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఓడించిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ తిప్పలూరు శ్రీనివాస్, టౌన్ అధ్య క్షుడు హరికృష్ణ, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు గంజి మనోజ్, జిల్లా ఉపా ధ్యక్షుడు ముక్కు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వడ్డీపాటి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, రాధాకృష్ణమూర్తి, చెన్నా సుబ్ర హ్మణ్యం, మధు, రాంప్రసాద్, ఈశ్వరయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



కనిగిరి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సంధర్భంగా ఆదివారం మండల న్యాయ సేవాధికార ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో స్థానిక ఎస్‌కెఆర్ చెవిటి మూగ, మానసిక దివ్యాంగుల పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగ చిన్నారులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మానసిక, శారీరక వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ఎస్.అంజిరెడ్డి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ప్రజా రవాణా శాఖ ఉద్యోగి సౌలు, మండల న్యాయ సేవాధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తీర్పుతో.. సిట్టింగ్‌ల్లో టెన్షన్

**మొదటి పేజీ తరువాయి** వ్యతిరేకతకు కారణమవుతోంది. దీంతో పాటు వైకాపా నాయకల ఇసుక, మట్టి, మద్యం దోపిడీ ప్రతి వర్గానికి చెందిన ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. హద్దుపద్దు లేకుండా ఇష్టారీతిన కరెంటు, బస్సు చార్జీలను పెంచేసి ప్రజలపై అదనపు భారాన్ని విధించారు. ఒక పక్క వైకాపా సంక్షేమం అమలు చేస్తున్నామని డాంభికాలు చెప్పుకుంటూ అంతకు మించి ప్రజల నుంచి వివిధ పన్నులు, ఇతర మార్గాల ద్వారా కాజేయడం ప్రజలు గ్రహించారు. ఇలాంటి పరిస్థితులే తెలంగాణాలో బిఆర్ఎస్ అవలంభించడంతో ప్రజలు బిఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపారు.

### కొంపముంచిన క్యాంప్ కార్యాలయాలు

తెలంగాణాలో నిన్నటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఓటమికి ప్రధానకారణం క్యాంపు కార్యాలయాలే అనే చర్చ నడుస్తుంది. తెలంగాణాలో ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తామే రాజులం, తామే శాసనకర్తలం, తమ కనుసన్నలలో ప్రతీధి జరగాలి అధికారులు సైతం ప్రభుత్వ కార్యాలయాలకంటే తమ క్యాంపు కార్యాలయాలకు వచ్చి తాము చెప్పినట్లు పనిచేయాలనే ఎమ్మెల్యేల విపరీతబుద్దులు నేడు సిట్టింగ్‌ల అడ్రస్సులు గల్లంతయ్యేందుకు కారణమైంది. ఇదే పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రకాశం జిల్లాలోను అధికంగా కొనసాగుతుండటంతో రాబోయే రోజుల్లో ఇక్కడి అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కూడా అదే పరిస్థితి పునరావృతం కానుంది. అధికారులు ప్రజలకు సేవలు చేయనివ్వకుండా తాము చెప్పినట్లే పనిచేయాలని జిల్లాలోని ఎమ్మెల్యేలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్యేలు వారి కార్యాలయాలకు అధికారులను పిలుచుకొని వారితో గంటల తరబడి తమకు అనుగుణంగా ఆదేశాలు సూచనలు ఇవ్వడంతో అధికారులు ప్రజా సేవకంటే ఎమ్మెల్యేల సేవలో మునిగిపోతున్నారు. గతంలో ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి సమస్యలపై అధికారులతో మాట్లాడే వారు కానీ ఈ పరిస్థితి మారడం ఇదే సమయంలో సదరు ఎమ్మెల్యేల అండతో వాళ్ల అనుచరులు ఇష్టమొచ్చినట్లు అక్రమాలకు తెరలేపారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల అనుచరుల ఆగడాలపై ఫిర్యాదులు చేసినప్పటికి అధికారులు చర్యలు తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ఒక వైపు ప్రభుత్వంపై వివిధ వర్గాల పూర్తి వ్యతిరేకత, మరో వైపు ఎమ్మెల్యేల నియంతృత్వ ధోరణి ప్రభావం జిల్లాలో ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. తెలంగాణ మాదిరిగా తాము కూడా ప్రతికూలత ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికార పార్టీ సిట్టింగ్‌లలో కలవరం మొదలైంది.

# ముందే తేల్చిన 'పోల్ పల్స్'

POLL PULSE
Trustworthy Election Survey

**మొదటి పేజీ తరువాయి** ఫలితాలను అనేక సంస్థలు ప్రకటించాయి. దేశంలో పేరుగల సంస్థలతో పాటు కొత్తగా ఏర్పడిన సంస్థలు తాము సేకరించిన శాంపిల్స్ మేరకు ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో ప్రకటించాయి. కానీ ఆదివారం వెలువడిన తెలంగాణ ఎన్నికల ఫలితాలకు అంతక ముందుకు పోల్ పల్స్ ఇచ్చిన ఫలితాలు దాదాపు సమీపంగా ఉన్నాయి. పోల్‌పల్స్ సర్వే సంస్థ హెడ్ వడ్లమూడి భూపాల్ గత ఆరు నెలలుగా తెలంగాణ ఎన్నికల పరిస్థితిని ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ఈ క్రమంలో తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో ప్రత్యేక ప్రతినిధుల ద్వారా శ్యాంపిల్స్ సేకరించి ఎగ్జిట్ పోల్‌ను వెలువరించారు. పోల్‌పల్స్ సర్వే సంస్థ ఇచ్చిన వివరాల ప్రకారం కాంగ్రెస్ 66 నుంచి 75 స్థానాల్లో విజయం సాధిస్తుందని, బిఆర్ఎస్ 38 నుంచి 46 స్థానాలకు పరిమితమౌతుందని తెలిపింది. అలాగే బిజెపి 5 నుంచి 9, ఎంఐఎం 5 నుంచి 6, ఇతరులు 1 స్థానంగా ప్రకటించింది. ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో దాదాపు పోల్‌పల్స్ ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన ఫలితాలలకు సమీపంలోనే వెలువడ్డాయి.

# సినీ నిర్మాత మన్నం సుధాకర్ బాబు మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన సినీ నిర్మాత సుధాకర్ బాబు అనారోగ్యంతో చెన్నైలో ఆదివారం మృతి చెందారు. సుధాకర్ బాబు మొదట సినిమాటోగ్రాఫర్‌గా జీవితాన్ని ప్రారంభించి పలువురు ప్రముఖుల చిత్రాలకు పని చేశారు. అనంతరం సొంత నిర్మాణ సంస్థను స్థాపించి ఎన్నో ప్రజాదారణ కలిగిన చిత్రాలు నిర్మించి మంచి పేరు సంపాదించుకున్నారు. తారక రాముడు, పుట్టినిల్లా మెట్టినిల్లా లాంటి పలు చిత్రాలు నిర్మించి ప్రేక్షల ఆదరణ పొందుకున్నారు. అలాగే తన కుమారులను వివిధ శాఖలలో సినిమా రంగానికి పరిచయం చేశారు. సుధాకర్‌బాబు తల్లిదండ్రులు మన్నం వెంకయ్య, లక్ష్మమ్మలు మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన వారు. సుధాకర్ బాబు మృతి పట్ల పలువురు అభిమానులు, కళాకారులు, నాయకులు కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలిపారు.

## 100 మందికి ఉచిత బీపీ షుగర్ వైద్య పరీక్షలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత బి పి ,షుగర్ వైద్య శిబిరం ఆదివారం జరిగిం ది. ఈ శిబిరం లో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. నెలకు సరిపడా మందులు అందజేశారు. శిబిరం కు వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,ఉపాధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు ,ఎం.సాంబ శివరావు ,కె.బాజి ,బాలకొటేశ్వరరావు ,అచ్యుత భద్రయ్య ,బుల్లియ్య ,సనకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం హైదరాబాద్ వాలి సహకారంతో కర్లపాలెం బాపట్ల రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటసాయి రైస్ ట్రేడర్స్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉంటున్న 10 నిరు పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హైదరా బాద్ వలి మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవగా భావించి తనకు ఉన్నంతలో సేవా కార్యక్రమాలు చేయడ మే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప స ర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,మాజీ కో ఆప్షన్ సభ్యులు తా జ్ ,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు,కోటయ్య పాల్గొన్నారు.

## మోడీ చరిష్మాతోనే విజయం



దర్శి, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిష్మా తో భారతీయ జనతా పార్టీ, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మూడు రాష్ట్రాల్లో ఘనవిజయం సాధించటం తోపాటు, తెలంగాణలో మంచి ఓటింగ్ శాతం సాధించి నందుకు దర్శి పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ పత్తి బసవేశ్వర రావు, దర్శి పట్టణ అధ్యక్షులు అచ్యుత గురువార్జునరావు, దర్శి మండల రూరల్ అధ్యక్షులు కాకర్ల సాయి, ముండ్లమూరు మండల ప్రధాన కార్యదర్శి దేసు రాజా ప్రతాప్, దర్శి పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా వెలుగొండయ్య, దర్శి పట్టణ ఉపాధ్యక్షులు అచ్యుత శరత్ బాబు, దర్శి పట్టణ ఉపాధ్యక్షులు ఆవుల రామలింగారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాసులు, మైనార్టీ మోర్చా నాయకులు మసూద్, పట్టణ ఉపాధ్యక్షులు బస్సు నరసింహారావు, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేని సమాజం ఊహించలేం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు సమాజం ఊహించలేమని సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రతి ఒక్కరూ అభినందించాల్సిందేనని శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు అన్నారు ఆదివారం యుటిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ వేడుకలు రెండవ జిల్లా కౌన్సిల్ సమావేశాలను గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. తొలుత యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి, ఉపాధ్యాయ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ భావితరాల నిర్మాతలు తయారు చేయాలంటే ఉపాధ్యాయుల కీలకమన్నారు. ఉపాధ్యాయ మేధావులు కృషి ఫలితంగా 1974లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడిందన్నారు. అప్పటినుండి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేసి జీవితాన్ని ఇస్తారని కొనియాడారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం ద్వారా సమాజానికి భావి భారత పౌరులను అందించవచ్చు అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు చేస్తుంటే అణచివేత చర్యలకు పాల్పడుతూ, మేమోలు ఇవ్వటం ఇళ్లకు వచ్చి నోటీసు ఇవ్వడం దుర్మార్గమన్నారు. విద్యాహక్కు చట్టం రాష్ట్రంలో అగమ్య గోచరంగా ఉందని ఇప్పటికైనా నిర్మాణాత్మక చేపట్టాలని లక్ష్మణరావు సూచించారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యమించిన ఉపాధ్యాయులపై ఉక్కు పాదం మోపడం అనైతిక చర్య అప్రజాస్వామీకం విధానం అన్నారు. ఎప్పటికప్పుడు కమిటీలు వేయడం తప్ప సిపిఎస్ రద్దుకు ఎలాంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేదు అన్నారు., హామీలు ఇవ్వని రాష్ట్రాలు రాజస్థాన్ చతిస్గడ్ రాష్ట్రాలు సిపిఎస్ రద్దుకు నిర్ణయం తీసుకుని పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాయి అదే మార్గంలో మరికొన్ని రాష్ట్రాలు ప్రకటనలు చేశాయి అన్నారు. ఉపాధ్యాయులపై ప్రవీణ ప్రకాష్ కక్షపూరిత చర్యలు మానుకోవాలని, ఆ పదవి నుంచి తొలగించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురువుదే ఉన్నత స్థానం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై చిన్న చిన్న విషయాలకే చర్యలు తీసుకోవడం మంచిది కాదన్నారు. బాపట్ల జిల్లా సిఐటియు అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని నిరంకుశ విధానాలను విడనాడాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయ అక్రమ బదిలీలు నిలుపుదల చేసి కౌన్సిల్ పద్ధతిలో బదిలీలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జే వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాసరావు జిల్లా ఉపాధ్యక్షులు హరిప్రియ ఉపాధ్యక్షులు బండి బిక్షాలు కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి గౌరవ అధ్యక్షులు పాపారావు, రేపల్లె ప్రాంత జిల్లా కార్యదర్శి యంవి.బి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్ ఎం వెంకయ్య సిహెచ్ బాపయ్య, రేపల్లె మండల గౌరవ అధ్యక్షులు వైసిఎస్ కృపారావు అధ్యక్షులు చాటగడ్డ రాజ భూషణం, ఉపాధ్యక్షులు ఎం. సత్యనారాయణ ,టి. ఉదయభాను, ప్రధాన కార్యదర్శిగా వివి సుబ్బారావు, కోశాధికారి వి.పున్నారావు, సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కరీముల్లా, మస్తాన్ వలీ





మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల మైనారిటీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సయ్యద్ కరీముల్లా(వలపర్ల), ఎస్.కె.మస్తాన్ వలీ(మార్టూరు ) లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఉపాధ్యక్షులుగా మార్టూరుకు చెందిన బాజీవలి, బొబ్బేపల్లి చెందిన నాగూర్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వలపర్లకు చెందిన షేక్ మీరావలి మార్టురుకు చెందిన మహమ్మద్ ఇషాక్, పటాన్ జాకీర్, కార్యదర్శులుగా చిమ్మిరిబండకు చెందిన ఎస్కే మస్తాన్ వలి, దర్శికి చెందిన షేక్ ఖాసీం వలి, మార్టూరుకు చెందిన ఎస్కే రహిమ, నాగరాజు పల్లికి చెందిన అల్లావుద్దీన్, మార్టూరుకు చెందిన ఘర్నపూడి పెద్ద ఖరీముల్లా, వలపర్లకు చెందిన షేక్ మీరా హుస్సేన్, కోనంకి చెందిన షేక్ చాంద్, మార్టూరుకు చెందిన మౌలాల్, వలపర్లకు చెందిన ఎస్కే వలి, మార్టూరు చెందిన పొన్నూరు సుభానిలు నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ షేక్ రజాక్ శు భాకాంక్షలు తెలిపారు. మైనారిటీ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## జయహొ జగన్ యాత్రకు వైసీపీ నేతలు సంఘీభావం



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలనే దూడ సంకల్పంతో విజయనగరం నుంచి తిరుమల వరకు పాదయాత్రగా (820 కిమీ) 43 రోజులు పాదయాత్రగా బయలుదేరి ఆదివారం మార్టూరు గ్రామానికి విచ్చేశారు. ఈ మేరకు విజయనగరం జిల్లా శాసనమండలి సభ్యులు చేపట్టిన జయహెూ జగన్ యాత్రలో తిరుమల బయలుదేరిన ఆయనకు మార్టూరు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన యాత్రకు సంఘీభావంగా బయలు దేరారు. ఎమ్మెల్సీతో పాటు బాబు నాయక్, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేశ వలి, మార్టూరు మండల జేసి ఎస్ కన్వీనర్ సన్నీ, ఉప్పలపాటి అనిల్, బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, మండల నాయకులు సులేమాన్, మార్టూరు గ్రామ సర్పంచ్ రాజా నాయక్, మార్టూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుఖేందర్రావు, చిన్న నాగేశ్వరరావు, రవి తేజ, పర్చూరు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ రఫీ, యావ నాయకులు షేక్ జానీ బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 10న పర్చూరులో ముస్లింల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 10న పర్చూరులో అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో జరిగే ముస్లింల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ముస్లిం మైనారిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 10వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే సమావేశ ఏర్పాట్లను పరిశీలి ంచారు. పర్చూరు నియోజకవర్గంలో నిర్వహించే ఈ సమావే శానికి నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరవుతారని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి ముస్లిం మైనార్టీ నాయకులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: చదవడం మాక ిష్టం కార్యక్రమం ఆదివారం గ్రంధ పాల కుడు ఆళ్ల భాస్కరరావు విద్యార్థులను గ్రం థాలయంలో చదివించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొం దించుకోవచ్చని ప్రపంచ వింతలు, విశేషాలు పుస్తకం ద్వారా గ్రహించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో జరిగిన శుభకార్యక్రమానికి మాజీ ఎమెల్యే బూచే పల్లి శివ ప్రసాద్ రెడ్డి హాజరు అయ్యారు. పట్టణానికి చెందిన పార్టీ కార్యకర్త రాజ ఇంట్లో జరిగిన కార్యక్రమానికి శివ ప్రసాద్ రెడ్డి ఆదివారం హాజరై చిన్నారుల ను అశ్వరాధించారు. ఆయన వెంట స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు ఆదివారం మార్టూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లే కొన్ని అంశాలను ఈ సందర్భంగా వారు చర్చించారు. ఈ కార్యక్ర మంలో మార్టూరు మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు కాలేశావలి, మార్టూరు మండల మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, సీనియర్ నాయకులు సులేమాన్, యంపీటీసీ కరి ముల్లా, పటాన్ ఖాదర్ వలీ, కరిముల్లా, పోలీసు బాజీ, షేక్ రెహమాన్ రాము నాయక్, మోషే, షేక్ బాజీ బీ, రాణి, వికలాంగుల సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.



## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయంపై సంబరాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా అధ్యక్షులు పీవీ శివా రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆద్వర్యంలో పట్టణంలో రాచర్ల గేట్ సెంటర్‌లో స్వీట్స్ పంచడం జరిగింది భారతీయ జనతా పార్టీ గత నెల జరిగిన శాసన సభ ఎన్నికలలో ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ 3 రాష్ట్రాల్లో ఘన విజయం సాధించింది కనుక మోడీ నాయకత్వంలో సాధించిన విజయం గిద్దలూరు అసెంబ్లీ బీజేపీ నేతలు ఘన విజయం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మునగనూరి రామకృష్ణ, పట్టణ బీజేపీ బీజేవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేపీ నాయకులు రమణ, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బుర్రా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు కుమారుడు నవీన్ యాదవ్ తేజస్వినిల వివాహం ఇటీవల బెంగుళూరులో జరగ్గా ఆదివారం మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలో వైభవంగా జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదనయాదవ్ పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫార్, యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు రమణమ్మ దంపతులు, ఆలా వీరవెంకటశివ ప్రసాద్ దంపతులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు అధకారులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## తుఫాను దృష్ట్యా అధికారులు అప్రమత్తం



టంగుటూరు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా మండల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మండలంలోని అనంతవరం పంచాయతీ పరిధిలో గల సముద్ర తీర ప్రాంతాలైన అనంతవరం, తేటుపురం, తాళ్లపాలెం, పసుకుదురు గ్రామాల ప్రజలకు తుఫాను తీరం దాటే సమయంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా మండల రెవెన్యూ అధికారులు ఒక్కొక గ్రామానికి కమిటీలు ఏర్పాటు చేసి తుఫాను తీరం దాటే వరకు ఆ కమిటీలను గ్రామంలోని ఉండేలాగా ఏర్పా టు చేశారు. అత్యవసర సమయాలలో ఆయా గ్రామ ప్రజ లను మెరక ప్రాంతాలకు, తుఫాన్ షెల్టర్లకు, ప్రభుత్వ పాఠ శాలలకు తరలించుటకు తగిన ఏర్పాట్లను చేశారు. పోలీ సు సిబ్బంది తుఫాను ప్రభావం వలన ప్రజలకు కలిగే అపాయము నుండి రక్షించుటకు గజ ఈత గాళ్లను, పడ వలను ఎస్సై ఖాదర్ భాషా ఆధ్వర్యంలో సిద్ధం చేశారు. తు ఫాను ప్రభావం వలన ముందస్తు చర్యలో భాగంగా నేడు, రేపు పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది.

# ఆక్వా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



రేపల్లె,మేజర్‌న్యూస్: తుఫాను నేపథ్యంలో ఆక్వా రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని నష్టం వాటిల్లకుండా ముం దస్తుగా ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సైదా నాయక్ సూచించారు ఆదివారం తుఫాన్ ప్రభావం ఆక్వా రైతుల మీద పడకు ండా వారికి సూచనలు సలహాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచేపలు కానీ రొయ్యలు కానీ పట్టుబడి చేయరాదని మేతలు బాగా తగ్గించి వేయాలన్నారు. ఎటువంటి ఎరువులు కాని రసాయన మందులు కాని చెరువులలో చల్లరాదని కరెంట్ లభ్యత వుండదు కాబట్టి డీజిల్ ఆయిల్ సరిపడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొత్తగా రొయ్య పిల్లలు/చేప పిల్లలు వదులుట కాని బదిలీ కానీ చేయ రాదని తెలిపారు. బలహీనంగా వున్న చెరువు గట్లను ఇసుక బస్తాలతో పటిష్ట పరచూకోవాలని అదిక వర్షపాతానికి చెరువులు పొంగే అవకాశం వున్నందున కొంత నీటిని ముందుగానే బయటకు తీసుకోవాలన్నారు. చెరువు గట్లు మీద కాపలా వుండే వృద్ధులను, మహిళలను పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని మబ్బులు వర్షం కారణంగా ప్రాణ వాయువు స్థాయి తగ్గే అవకాశం వున్నందున పొటాషియం పర్మాంగనేట్ లేదా కాల్షియం పెరాక్సైడ్ లేదా ఆక్సిజన సిద్దంగా వుంచుకోవాల న్నారు. పీతల చెరువులకు, గట్లు యెత్తు తక్కువ వున్న రొయ్యల చెరువులకు 1 మీటర్ యెత్తుతో చెరువు చుట్టూ వలను యేర్పాటు చేసుకోవాలని అదిక వర్షపా తం కారణంగా ఉదజని సూచిక తగ్గే అవకాశం వున్నందున వర్షం తగ్గిన వెంటనే 1 ఎకరాకు 50 నుంచి 100 కె.జి లు వ్యవసాయ సున్నం వాడుకావాల ని సూచించారు. తల్లి చేపలు చనిపోయె అవకాశం వున్నందున పట్టుబడి చేయుటకు ఐస్ సిద్దంగా పెట్టుకోవాల న్నారు. చనిపోయిన చేపలు వెంటనే వేరేసి గోతులో సున్నం వేసి కప్పెటాలని తెలిపారు. రొయ్యల చెరువులో వర్షం తగ్గిన వెంటనే చెరువుల లోని వర్షపు నీటిని బయటకు పంపించాలని చెరువు గట్లు మీద విద్యుత్తు ప్రమాదం జరిగే అవకాశం వున్నందున అప్రమత్తంగా వుం డాలని ఆక్వా రంగ రైతులకు సూచించారు.

# నిజాంపట్నంలో 3 వ నెంబర్ ప్రమాద సూచిక





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్ గా మారడంతో నిజాంపట్నం మండలంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతరెండు నెలలుగా పంట పొలాలకు నీరు అందక నిరాశ చెందిన రైతులు పంట చేతికొచె సమయంలో తుఫాను రావడం రైతులు భయం దూలనకు గురవుతున్నారు. వేలకు వేలు పెట్టుబడి పెట్టామని తుఫాను వల్ల భారీ వర్షాలు కురిస్తే పంటలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని మేమంతా రోడ్లు పడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు మరో ప్రక్క తుఫాను వలన సముద్రంలో చేపలు వేటకు వెళ్లిన బోట్లన్నీ హార్బర్ కు చేరుకున్నట్లు మత్స్ శాఖ అధికారులు ఆదివారం తెలిపారు. హార్బర్ లోని మూడవ నెంబర్ ప్రమాద సూచిక ఎగరవేసినట్లు ఎఫ్ డి ఓ సందీప్ తెలియజేశారు. అంతేకాక తుఫాను ప్రభావంవలన సముద్రంలోనే అలలు ఎగసి ఎగసిపడుతున్నట్లు ఆయన తెలిపారు. తుఫాను తీరని తాకే వరకు బోట్లు వేటకు వెళ్ళ వద్దని అన్నారు అయితే తుఫాను సమాచారాన్ని పోర్ట్ కన్జర్వేటర్ సంబంధిత అధికారులు తెలియజేయాలి కానీ తుఫాను సమయంలో అధికారులు ఎవరూ కార్యాలయంలో లేకపోవడం ఘమనార్హం.

# ఆర్యవైశ్య వన భోజనాల్లో ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మోడల్ స్కూల్ సమీపంలోని భ్రమరాంబ వెంచర్‌లో ఆర్యవైశ్య కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. అందరూ ఐకమత్యంతో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కనిగిరి అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య నాయకులు ఉగ్ర నరసిం హారెడ్డి కి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీని వాసులు రెడ్డి ,వివిఆర్ మనోహరావు, వోలేటి చిన్న, మారుతి, కోటా సురేష్ పాల్గొన్నారు.

# భైరవకోనలో భక్తుల విశేషపూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన ఆదివారం భక్తులు పర్యాటకులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను పూజించి పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరించి కుంకుమార్చన విశేషపూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ నర్రా నారాయణరెడ్డి, చైర్మన్ సిద్దురమణారెడ్డి సూచనలతో సిబ్బంది అన్నివసతులు కల్పించారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా స్థానిక జలపాతం వీక్షించి భక్తులు పర్యాటకులు స్నానాలుచేసి అనంతరం దేవస్థానం పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కుబడులు చెల్లించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పూజలు చేశారు. కార్తీకమాసం ఆదివారం కావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు జలపాతం వద్ద నీరు పడుతుండటం వల్ల భక్తులు పర్యాటకులు ప్రముఖులు అధికసంఖ్యలో భైరవకోన తరలివచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం సిబ్బంది, అర్చకులు, భక్తులు పర్యాటకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని అమ్మవారికి మొక్కలు చెల్లించారు. ఈ మొక్కలు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్కన మండలాలైనా సింగరాయకొండ, కందుకూరు, కొండేపి, పొన్నలూరు, టంగుటూరు మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారిని మొక్కలు చెల్లించారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మంటూ ఆలయం చెట్టు ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంచి పెట్టినట్టు ఆలయ కార్యనిర్వాణాధికారి ఆర్.శివ శంకర్ రావు తెలిపారు.

## ప్రత్యేక ఓటరు నమోదు పరిశీలన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని తాసిల్దార్ పిన్నక మధుసూదన్ రావు ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, సూపర్ వైజర్ లలిత కుమారి పాల్గొన్నారు.



## జోరు వానలోను ఓటర్లతో ఇంటూరి నాగేశ్వరరావు

గుడ్లూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల సంఘం ఆదేశాలతో ఓటరు జాబితాల పరిశీలన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గుడ్లూరులోని పోలింగ్ బూత్ లను కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. బూత్‌ల వద్ద ఉన్న ఓటర్లతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఒకవైపు జోరుగావానకురుస్తున్నా ఎన్నికల సంఘం చేపట్టిన కార్యక్రమం ఏ మేరకు జరుగుతుందో తెలుసుకున్నారు. ఓటరు జాబితాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక నాయకులకు సూచించారు.

## టిడిపి అధికారంలో వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త గట్టి కృషి చేయాలి

కొనకొనమిట్ల, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చేందుకు ప్రతి కార్యకర్త గట్టి కృషి చేయాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి ఆదివారం ఆయన మండలంలోని గనివానిపాడు , వాగమడుగు, రేగడపల్లి,అంబపురం గ్రామాలలో ని తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ



సభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహం గురించి నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, గొట్ల గట్టు సర్పంచి పెరికే సుఖదేవ్, మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు యాదవ్,తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి

- వన సమారాధన ఐక్యతకు ప్రతీక
- శిద్ధా రాఘవరావు దంపతులకు ఆర్యవైశ్యులు ఘన సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: సమాజ సేవలో ఆర్య వైశ్యలు ముందుండాలని, తాము సంపాదించిన దానిలో కొంత మేర వెచ్చించి తోటి వారికి సహాయ పడాలని మాజీ మంత్రి, వైకాపా నాయకులు శిద్దా రాఘవ రావు కోరారు. దరిశి మండల ఆర్యవైశ్య వనసమారాధన మహోత్సవము ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ముఖ్య అధితులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా శిద్దా రాఘవ రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయుట వలన మానవ సంబంధాలు పెరుగుతాయాన్ని, అందరి మధ్య ఐక్యత పెరిగితుందని అన్నారు. పట్టణంలోని శ్రీ నాగసాయి దత్త ఆశ్రమము నందు కార్తీకమాసం సందర్భంగా దర్శి మండల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో వనసమరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య





అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య మహిళా గౌరవ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీ పద్మావతి పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య సభ్యులు అందరూ కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత సాయి బాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీకమాస పర్వదిన సందర్భంగా దీపాన్ని వెలిగించి, వనసమారాధన సభలో పాల్గొన్నారు. తదనంతరం కమిటీ సభ్యులందరు కలిసి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల నాయకులు, పట్టణ నాయకులు, మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

యువత సేవ భావం కల్గి ఉండాలి.

**- సమాజ సేవలో ఆర్య వైశ్య యువత ముందుండాలి: శిద్ధా సుధీర్ కుమార్**

యువత సేవభావం కల్గి ఉండి, సమాజ సేవలో ఆర్యవైశ్యలు, యువత ముందుండాలి అని తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు, ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ సెంట్రల్ జోన్ చైర్మన్, వైకాపా యువ నాయకులు శిద్దా సుధీర్ అన్నారు. దరిశి మండల ఆర్యవైశ్య వనసమారాధన మహోత్సవము కార్యక్రమంలో టిటిడి బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సుదీర్ కుమార్ మాట్లాడుతూ తోటి వారికి సహాయ పడాలని, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, పేద విద్యార్థులను చదివించే విదంగా కృషి చేయాలని కోరారు. పట్టణంలోని శ్రీ నాగసాయి దత్త ఆశ్రమము నందు కార్తీకమాసం సందర్భంగా దర్శి మండల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో వనసమరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిటిడి బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య సభ్యులు అందరూ కలిసి స్వాగతం పలుకగా, తరువాత సాయి బాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత టెంకాయ కొట్టి భోజనాలను మొదలుపెట్టి తిరిగి వనసమారాధన సభ లో పాల్గొన్నారు. తదనంతరం కమిటీ సభ్యులందరు కలిసి శిద్దా సుధీర్ కుమార్గారిని శాలువాతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల నాయకులు, పట్టణ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల గెలుపు సంబరాలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు:భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో బిజెపి స్పష్టమైన ఆధిక్యతను కైవసం చేసుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక పోస్ట్ ఆఫీస్ కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు బాణాసంచాను కాల్చి మితాయిలను పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోన్నా దుల రాఘవయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు మన్నే పల్లి వరప్రసాదరావు, కో ఇంఛార్జి జె సురేష్, ప్రధాన కార్యదర్శి లు చుండూరి మురళీ, పి. గాంధీ, ఎస్టి మోర్చ ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం, ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, కోశాధికారి చిన్ని పాండురంగారావు, సీనియర్ నాయకులు ముప్పల భూషయ్య, ఘట్టమనేని హరి బాబు, మార్తూరి రమేష్ నాయుడు, కార్యదర్శి వెల్లంపల్లి శ్రీధర్, పాకల శ్రీను, జి. మోజస్, రూరల్ మండలం అధ్యక్షులు చల్లా వెంకట రాజా, తానికొండ కోటయ్య ,తుమ్మపూడి శివ, అజయ్ రెడ్డి, గుడ్డే టి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు పై పొదిలిలో సంబరాలు



పొదిలి, మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆదివారం సాయంత్రం స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ నసీరుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , అభిమానులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీల ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ రేవంత్ రెడ్డి సారధ్యంలో అనూహ్య విజయం సాధించడం పై అభిమానులు, నాయకులు భారీ బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, డిసిసి ఉపాధ్యక్షులు నేత పాలెం బాబు, మండల రైతు సంఘం అధ్యక్షులు బొట్టు వెంకటేశ్వర రెడ్డి, పొదిలి పట్టణ అధ్యక్షులు ఖాదర్ బాషా, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త బాబావలి, కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని షేక్ మహమ్మద్ రఫీ(ఎమ్మెల్యే), కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పథకాలు ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు



జరుగుమల్లి, మేజన్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం పథకాలు ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలును చేకూరుతుందని ప్రజలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు గురించి తెలుసుకొని అవసరం ఎంతైనా ఉందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఆదివారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో జరిగిన సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ ద్వారా లైవ్‌ను మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఈ గ్రామంలో ఎంత మంది లబ్ది పొందారు వారి వివరాలు తెలియపరచాలని ఈ సందర్భంగా ఆయనకు గుర్తు చేశారు. ఏఏ స్కీముల ద్వారా ఈ గ్రామానికి వచ్చినాయి తెలియపరచాలని ఒకవేళ పథకాలు అందని వారికి ఎప్పటి లోపు వారిని అందిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ఈవో ఆర్‌డి ఎం.అంజలీదేవి, సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం ప్రధానఅర్చకులు యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని అఖండ దీపాలు వెలిగించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్య నిర్వహణాధికారి జి.రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ట్రస్టుబోర్డు సభ్యులు యం.మధుసూధనరావు, జిలకర అంజలీదేవి నారాయణమూర్తి, ఆలా కొండమ్మ లక్ష్మయ్య, మాజీ సభ్యులు పి.నారాయణరావు, నాయకులు కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# దొరల పాలనపోయి తెలంగాణలో ప్రజా పాలన

## కాంగ్రెస్ గెలుపుపై రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించిన అందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ తెలంగాణలో దొరల పాలన పోయి ప్రజల పాలన వచ్చిందని ఈ విజయానికి కారణమైన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయానికి భాగస్వాములైన ప్రకాశం జిల్లావాసులకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొండేపి ప్రజలకు ప్రకాశం జిల్లా భవన నిర్మాణ కార్మికులు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఓటు వేశారని పార్టీలకతీతంగా తానుకు పరోక్షంగా మద్దతు తెలియజేశారని, వివిధ రాష్ట్ర పార్టీల కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఓటు వేశారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి: బిసీ సాగర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దివ్యాంగులు వివిధ ప్రతిభావంతులు పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండి వారికి వారికి ఆత్మస్థైర్యం కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బీవి సాగర్ పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ దివ్యాంగులు,

## గుడ్ న్యూస్ దివ్యాంగుల పాఠశాలలో ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

వివిధ ప్రతిభవంతుల దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం స్థానిక కర్నూల్ రోడ్‌లోని గుడ్ న్యూస్ అంధ దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగుల మధ్య అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరిపి వారికి పండ్లు పంపిణీ చేశారు. దివ్యాంగులకు హక్కులు చట్టాలు గురించి వారికి తెలియజేశారు. వారిని క్రీడల్లోనూ విద్యులను వాళ్ళు ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఆక్సా మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని విధాల తోడ్పాటు అందించాలని, వారి పట్ల వివక్షత చూపించిన కూడదని ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారికి ఉజ్వలభవిష్యత్తు అందించాల్సిన బాధ్యతుందని పేర్కొన్నారు.

# మూడు రాష్ట్రాల్లో బిజేపి గెలుపుపై సంబరాలు

## రాబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా సత్తాను చూపుతాం

## యోగయ్య యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బిజేపి గెలుపుపై ఆ పార్టీ ఒంగోలు కన్వీనర్ యోగయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్‌లలో విజయం సాధించడంపై పార్టీ క్యాడర్ సంబరాల్లో మునిగిపోయారు. కలెక్టరేట్ వద్ద చర్చి సెంటర్‌లో బాణా సంచా కాలుస్తూ గెలుపును ఎంజాయ్ చేశారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 350పైగా సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని యోగయ్య యాదవ్ ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు శివారెడ్డి, సిగ్గం శ్రీనివాసరావు, తొగంటి శ్రీనివాస్ రావు, బొడ్డులూరి ఆంజనేయులు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితే కచ్చితంగా ఐఏఎస్ సాధించవచ్చు

## – శ్రీహర్షిణీలో సివిల్స్‌పై అవగాహన సదస్సులో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆదివారం నాడు ఒంగోలులోని శ్రీ హర్షిణీ విద్యాసంస్థలో ఐఏఎస్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కొరకు హైదరాబాదులోని సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత ఆధ్వర్యంలో సివిల్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. అవగాహన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి బాలలత మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ స్థాయి నుండి సివిల్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. మొదటి సంవత్సరం నుండి ప్రతిరోజు న్యూస్ పేపరు చదువుచు కరెంట్ అఫైర్స్ విషయాల మీద నోట్స్ తయారు చేసుకొనే విధానాన్ని తెలియజేశారు. అదేవిధంగా ఎస్‌సీఈఆర్‌టి టెక్ట్ బుక్స్ ఎలా చదవాలి అనే విషయం మీద అవగాహన




కల్పించారు.

విద్యార్థులు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా కష్టపడి ఇష్టంతో చదివితే కచ్చితంగా ఐఏఎస్ సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులుకు ఐఏఎస్ పరీక్షపై ఉన్న అనుమానాలను, అపోహలను నివృత్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ డిగ్రీ స్థాయి నుండి మన ఒంగోలు విద్యార్థులకు సివిల్స్ పరీక్షలలో విజయం సాధించే దిశగా డిగ్రీ మొదటి సంవత్సరం నుండే శ్రీ హర్షిణీ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, అధ్యాపకులు ఇస్మాయిల్, రాజశేఖర్, రవీంద్ర, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, గిరీష్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ 'స్పందన' తాత్కాలికంగా రద్దు

## – జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదీన రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిచౌంగ్ తుఫాను దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఎవరూ ఒంగోలు రావద్దని ఆయన సూచించారు.

# శ్రీరామ్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్ : డా. చాపల వంశీ కృష్ణ సహకారంతో ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మొదటి ఆదివారం ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. శ్రీవాణి విద్యా నికేతన్ స్కూల్ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 2 గంటల వరకు జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు సుమారు 70 మంది రోగులు ఉచితంగా వైద్యాన్ని, సలహాలు, సూచనలను పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, నరములు, స్త్రీల సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సమస్యలు, దగ్గు, నెమ్ము, ఆయాసం, ఛాతి, ఊపిరి తిత్తులు, చిన్న పిల్లలు, ఇ యన్ టి, దంత సమస్యలు, బిపి, షుగర్, థైరాయిడ్, ఫిజియో థెరపి సమస్యలు, మొదలగు అన్ని రకాల వ్యాధులకు నిపుణులైన వైద్యులచే వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ గుండె పరీక్ష, బిపి, షుగర్, యూరిక్ యాసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష, పల్స్ ఆక్సీ మీటర్ పరీక్షలు ఉచితంగా చేసి అందరికీ మందులు ఉచితంగా అందజేశారు. ఈ మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరంలో డా.సానల ధీరజ్ బాబు గారుబీ డా.సున్నపు విజయ్ కుమార్ గారుబీ డా.నాగిడి కుమార్ వర్మ, బీ డా. హరి కృష్ణ ప్రసాద్ యఱ్ఱు, డా. నందలూరు సరయు, డా. పొక్కిన ఏడుకొండలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, వినుకొండయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని కొత్తపట్నంలో విద్య వైద్య రంగాలలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ చాపల వంశీ కృష్ణ దంపతులని అభినందించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. స్వగ్రామం కొత్తపట్నంలో సొంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెల మొదటి ఆదివారం జరిగే ఈ ఉచిత వైద్య శిబిరం తిరిగి జనవరి నెల మొదటి ఆదివారం శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు డాక్టర్ వంశీకృష్ణ



తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర కుమార్ వర్మ, ప్రదీప్ వర్మ, పట్టపు ప్రకాశం, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, రవి, నాగరాజు, సూపర్వైజర్ కొక్కిలిగడ్డ శ్రీను, మాల్యాద్రి, పున్నయ్య, గ్రామ ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ నేడు చెన్నై- మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారని ఈ తుఫాన్ ప్రభావంతో ఆదివారం రాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులు అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సూచించారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కోరారు.

## ఆటో బోల్తా - పలువురికి గాయాలు





మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు మండల పరిధిలోని గ్రోత్ సెంటర్ సమీపంలోని అంజలి గ్రానైట్ ఎదురు జాతీయ రహదారిపై ఆదివారం ఆటో బోల్తా పడి ఎనిమిది మందికి గాయాలు అయినట్లు సమాచారం. వి వరాల్లోకి వెళితే మద్దిపాడు మండల పరిధిలోని లింగంగుంట గ్రామానికి చెందిన ఒక కుటుంబం అద్దంకి సమీపములోని సింగరకొండ దేవాలయానికి వెళుతున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 8 మందికి గాయాలు అయ్యాయి.108 వాహనము ద్వారా వారిని ఒంగోలు హాస్పిటల్‌కి తరలించారు.

## శ్రీ దత్త క్షేత్రంలో కార్తీక వన భోజనాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనములు ఆదివారం దత్తక్షేత్రమునందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సీతారాం సారధ్యంలో జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ వేటపాలెంలో హిందువులు అంతా కలసి ఐక్యమత్యంతో వనభోజనములు ప్రతి సంవత్సరము నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇది చాలా చక్కటి విధానం, దీనివల్ల హిందువుల మధ్య ఐక్యత భావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించుకోవడం వల్ల హిందూ యువతలో ఆధ్యాత్మిక భావన ,నూతన ఉత్సాహము పెంపొందుతుందని అన్నారు. కరణం మురళీకృష్ణ నున్న శివప్రసాదరావు, కోడూరి తరుణ్ కుమార్ ,ఇరుకుని సాంబశివరావు సత్రం మల్లేశ్వర రావు ,వెంకయ్య నాయుడు, ఆవులు పున్నయ్య, శ్రీమతి ప్రమీల దేవి, బండ్ల చంద్ర, సంధ్య, పద్మావతి ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



- ◆ యువత భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం
- ◆ నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు భర్తీ
- ◆ గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

# జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్ రెడ్డి..?

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పాలనలో మోసపోయిన యువత భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అర్ధవీడు మండలం, గన్నేపల్లె గ్రామంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు తో కలిసి గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి, ఇంటింటికి తిరిగి ప్రజలకు కలుసుకొని 'టీడీపీ జనసేన'ల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి అధికారంలోకి రాకముందు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రతీ యేటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని అబద్ధపు హామీలు ఇచ్చాడని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగన్ రెడ్డి తన సాక్షి క్యాలెండర్ విడుదల చేస్తున్నాడే తప్ప, ఈ నాలుగున్నర ఏళ్ళలో ఒక్క జాబ్ క్యాలెండర్ అయిన విడుదల చేశాడా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే యువగలం ద్వారా 20లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్ధత వైసీపీ ప్రభుత్వానికి, చదువుకున్న మేధావులు, నిరుద్యోగ యువత, రైతులు, మహిళలు అన్నీ వర్గాల ప్రజలు ప్రతీ ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి పాటుపడే 'టీడీపీ జనసేన'ల ఉమ్మడి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి, గన్నేపల్లె గ్రామ నాయకులు తిప్పిశెట్టి వెంకట రమణ, షేక్ రసూల్, గుడిపాటి చిరంజీవి, నల్లబోతుల బాలయ్య, దూదేకుల కాశయ్య, బాషా, చేరెడ్డి చిన్న కాశిరెడ్డి, బియ్యాల నారాయణ, బోయపాటి వెంకటేశ్వర్లు, చేకూరి రమణారావు, ఇప్పర్ల సత్యనారాయణ, గుడిసె పిచ్చిరెడ్డి, కరీముల్లా, పిచ్చిరంగారెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహా రావు, సంయుక్త కార్యదర్శి కాల్వ బాలరంగయ్య, అర్ధవీడు మండల అధ్యక్షులు కలగొట్ల అల్లూరయ్య, కంభం అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్, సిద్ధం వెంకటేశ్వర్లు,శ్రీపతి కృష్ణయ్య, జమ్ములదిన్నె పిచ్చయ్య, వీరనాల గోపాల్, చెన్నకేశవులు టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులాంతర వివాహ దంపతులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

**చప్పిడి వెంగళరావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ఇంటినివేశనస్థలం, వ్యవసాయ భూమి ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు డిమాండ్ చేశారు. జీవో 50ను సవరణ చేసి కులాంతర వివాహాలనుప్రోత్సహించి, కులనిర్మూలన కు ప్రభుత్వం కృషి చేసి, అంబెడ్కర్ ఆశయాలు నెరవేర్చాలని మొదలగు డిమాండ్లతో కులాంతర వివాహాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గిరాల విజయకుమార్ అధ్యక్షతన ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ముందు అంబేద్కర్ గారి కాంస్య విగ్రహం దగర జరిగిన కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథిగా హాజరైన దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు సంపత్ కుమార్ చిట్టిమాల, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జంద్రా జుపల్లి ఆంజనేయులు మాదిగలు సంయుక్తంగా మాట్లాడుతూ కులాంతర వివాహాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 50ను సవరించి, ఓసీ మహిళలను వివాహం చేసుకున్న ఇతర కులాల పురుషలకు ప్రభుత్వం నుండి వచ్చు ప్రోత్సాహక ఆర్థిక సహాయం మంజూరు చేసేలా జీఓ సవరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి కొండ విద్యా సాగర్, చీరాల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నీలం శక్తి ప్రదీప్, కులాంతర వివాహాల సంక్షేమ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల సింగయ్య, కార్యదర్శి దార్ల బ్రహ్మయ్య,దళిత ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, దళిత వాణి రిపోర్టర్ సుబ్బారావు కులాంతర వివాహం కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో వి సి కె పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మెట్నసాల ఆదినారాయణ ఎస్టి నాయకులు శ్రీరామ్ నాగ రాజు త్యాగరాజు గరికపాటి నాయకులు ఏసపోగు బాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

- ◆ తెలంగాణ గెలుపుతో జిల్లా క్యాడర్‌లో జోష్
- ◆ కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో బాణా సంచా కాలుస్తూ సంబరాలు
- ◆ గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులకు, పార్టీ పెద్దలకు శుభాకాంక్షలు - ఈదా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో జిల్లా కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ పెరిగింది. జిల్లావ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి నేతృత్వర్యంలో ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో బాణా సంచా కాల్చారు. స్వీట్లు పంచి పెట్టుకొని తెలంగాణ గెలుపును ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఈదా మాట్లాడుతూ తెలంగాణాను విజయపదంలో నడిపించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్గాంధీ, సొనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గే, గిడుగు రుద్రరాజు, తెలంగాణా కాంగ్రెస్ నాయకులకు, గెలిచినా అభ్యర్థులందరికీ ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ గెలుపును స్ఫూర్తిగా తీసుకుని జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. తదుపరి పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజల సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ విజయోత్సవ వేడుకల్లో నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, పీసీసీ అధికార ప్రతినిధి సతీష్, పీసీసీ సభ్యులు రసూల్, కొప్పోలు సుబ్బారావు, జిల్లా నాయకులు దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, ప్రసన్నరాజు, సుదర్శి రవి, తెలగలపూడి బుజ్జి, ఉంగరాల శ్రీను, జికోబ్, బాలు నాయక్, రసూల్, సామ్యేల్, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గిన్నారు.

**కాంగ్రెస్ విజయం తెలుగు రాష్ట్రాల ప్రజల విజయం: శ్రీపతి సతీష్**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం ప్రజల విజయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ అన్నారు. ప్రకాశం యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే రసూల్ ఆధ్వర్యంలో స్థానిక కబాడీపాలెం సెంటర్లో కాంగ్రెస్ ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ హాజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ అభిమానులు కట్ట రాజీవ్ నేతృత్వంలో బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీపతి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ విజయం సోనియమ్మకు కానుకగా ఈ విజయానికి కారణమైన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కారణమని కొనియాడారు. తాను గత 15 రోజులుగా తెలంగాణలో ఐదు జిల్లాలు రంగారెడ్డి నల్గొండ వరంగల్ జగిత్యాల గ్రేటర్ హైదరాబాద్ సుమారు 15 అసెంబ్లీలలో కాంగ్రె స్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయడం జరిగిం దన్నారు. సమిష్టి కృషితోనే తెలంగాణలో విజయం సాధించగలిగామని తెలిపారు. ఈ విజయోత్స వంలో శీలం నవీన్ గౌరై ముచ్చు అనిల్, ఎద్దు కళ్యాణ్ కట్టా సీతయ్య, చావ్లా అనిల్, గిద్దల మల్లి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం ద్వారా అర్హులైన పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ అందజేస్తుందని, ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హనుమంత రావు అన్నారు. మండలంలోని మారెళ్ళ, తూర్పు కంభంపాడు గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమావేశాలు ఆదివారం జరిగాయి. ఈ సమావేశాలలో వివిధ శాఖలో చెందిన అధికారులు పాల్గొని ఆయా శాఖల ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీని వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వాల వాటితోపాటు కేంద్ర ప్రభుత్వ వాటా ప్రజలకు చేరుతుందని, వ్యవసాయ, ఆరోగ్య,వెలుగు, ఉపాధి హామీ,విద్య తదితర శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందజేస్తుందన్నారు. పొలము ఉన్న ప్రతి రైతుకు ప్రతి ఏడాది పిఎన్‌జిఎస్‌వై పథకం ద్వారా ఆరువేల రూపాయలు అందజేస్తుం దన్నారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఒక యూరియా బస్తాకు కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు సబ్సిడీ ఇస్తుందన్నారు. అలాగే ఇతర ఎరువులకు సబ్సిడీ అందజేస్తుం దన్నారు. యూరియా, డిఏపి, 14 35 14, 28 28 0 ఎరువులకు ప్రత్యామ్నా యంగా నానో లిక్విడ్ ఎరువులు ప్రతి ఆర్‌బికేలో అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు శంకర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఇఓఆర్‌డి శ్రీదేవి, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది ఎంప్టీ జే. ప్రభాకర్, ఎం.వేణుగోపాల్, డి.యోగేశ్వరమ్మ, జి.కోటిరెడ్డి, వివిఏలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 7న టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిరండి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఈనెల 7న ప్రారంభోత్సవం చేయనున్నట్లు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి



గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ మేరకు టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా రోడ్డులోని మంజునాథ ఫంక్షన్ హాల్ వద్ద నూతనంగా నిర్మించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. కావున యర్రగొండపాలెం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గూడూరి ఎరిక్షన్ బాబు కోరారు.

## ప్రభుత్వ పథకాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో పనిచేస్తున్న వివిధ కార్మికులకు (ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, స్కూల్ శానిటేషన్, వెలుగు వివోఏ, మెప్మా ఆర్పీలు మొదలగు వర్కర్లు) కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు జి.బాల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న వర్కర్ల శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతూ పాలక పార్టీలు అధికారంలోకి రానికి అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే వర్కర్లకు కనీస వేతనం ఉద్యోగ భద్రత అమలు కావట్లేదని అన్నారు. నెలలు తరబడి గౌరవేతనాలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న వర్కర్లందరూ ఐక్యమై సంఘటితంగా పోరాటం చేసి హక్కులు సాధించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, తదితర సౌకర్యాలు పథకాలలో పనిచేసే వర్కర్లకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య సిఐటియు రాచర్ల మండల కార్యదర్శి డి తామస్ కొమరోలు మండల కార్యదర్శి వై.సింగరయ్య, అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం నాయకులు ఏ.కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె.నూర్జహాన్, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుష్ప, స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు జి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంచాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మెప్మా కార్యాలయంలో చీమకుర్తి పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహించి, ప్రముఖుల చేతుల మీదగా బహుమతులను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి వికలాంగులల్లో ఆత్మస్థైరాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు చీమకుర్తి పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు షేక్ మహ్మద్ రఫీ అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఫించను రూ.6 వేలకు పెంచాలని, షరతులు లేకుండా ఇళ్ల స్థలాలను మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఒంటరి దివ్యాంగులకు ప్రత్యేక రేషన్ కార్డును మంజూరు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగాలల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకలు మద్దాళి మాదవరావు, జగనన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీర్రాజు, మెప్మా కార్యాలయ అధికారి సంపత్, డిఇఓ చిరంజీవి, బత్తుల మల్లిఖార్జున్, ఇనగాల శ్రీరాములు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో 'ఘంటసాల' కు ఘననివాళులు

### -తెలుగువారు ఉన్నతం కాలం ఘంటసాల స్వరం వినిపిస్తూనే ఉంటుంది...మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గానగంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ జయంతిని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘంటసాల విగ్రహం వద్ద ఆదివారం ఘంటసాల జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఘంటసాల విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ఘంటసాల గీతాలు ఆలపించి మూడు దశాబ్దాలే కాని....ఏడు శతాబ్దాలైనా ఆయన పాటలు తెలుగువారి గుండెల్లో గూడుకట్టుకుంటాయన్నారు. ముఖ్యఅతిదులుగా జగనన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు వి.వీరాజ్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ తెలుగువారు ఉన్నంత కాలం ఘంటసాల స్వరం వినిపిస్తూనే ఉంటుందన్నారు. ఘంటసాల పాటలు అజరామరమన్నారు. ఈ సంద ర్భంగా సంస్థ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో 2015లో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఘంటసాల జయంతి, వర్ధంతిని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిలు వీర్రాజు, మున్సిపల్ చైర్మెన్ రాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి ఇనగాల శ్రీరాములు, ఆర్డీఎఫ్ ఇ.శంకర్, బిసి నాయకులు బత్తుల మల్లిఖార్జున్, పోలీసులు కె.వెంగళరెడ్డి, సుబ్బారావు, బి.సి.నాయకులు దోమల వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులను కించపరిస్తే చర్యలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: దివ్యాంగులను ఎవరైనా సరై కించపరిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్ గుర్తు చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జడ్జి నిషాద్ నాజ్ మాట్లాడుతూ దివ్యాంగులకు తమకు




అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా చట్టాలపై దివ్యాంగులు అవగాహన కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేష్ అధ్యక్షుడు జి రమేష్‌బాబు, సీనియర్ న్యాయవాది శ్రీకాంత్ ఠాకూర్, మహిళా న్యాయ వాది యు స్నేహా, పిఎల్‌వి, ఎస్‌డి మతీన్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్శిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

దర్శి, మేజర్‌న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగించింది. దీనితో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దర్శిలో సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్లూరు కొండారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ సాధించిన సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని గడియార స్తంభం సెంటర్లో స్వీట్లు పంచి బాణా సంచా కాల్చారు. దర్శి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్ణ పుల్లారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిమల్లె పోలీస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న కోటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, దాసరి చెన్నకేశవులు సోషల్ మీడియా చైర్మెన్ బెళ శ్రీనివాస్, ములుగు మండల సిసిఎల్ అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి అనుమానాస్పద మృతి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున వాల్మీకి బజారుకు చెందిన రేకుల పెద అంకయ్య 40 సంవత్సరాలు వెలిగి వయసు కలిగిన వ్యక్తి ఇంటి ముందున్న మరో మహిళ ఇంట్లో అనుమామస్పద రీతిలో చనిపోయాడు. మృతుడికి ఒక అబ్బాయి ఒక అమ్మాయి బార్య గలదు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మృతదేహం వద్దకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని దర్శి హాస్పిటల్‌కు పోస్టుమార్టం రిపోర్ట్ నిమిత్తం పంపించారు. వ్యక్తి చనిపోయిన ప్రదేశంలో పలు అనుమానాలు ఉండటంతో ఆ ఇంటి మహిళను స్థానిక కన్యకా పరమేశ్వరి గుడి సమీపంలో పట్టుకొని తమ అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించిన స్థానిక ఎస్సై దేవకుమార్, సీఐ పాపారావులు తమ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి నేర ప్రవృత్తిలో నేరస్తుడు తప్పించుకోలేడని హత్య పని నిర్ధారణ అయితే ముద్దాయికి తప్పనిసరిగా శిక్ష పడుతుందని ఆ బజారు నివసిత ప్రజలతో అన్నారు. మృతుడికి వెనకవైపు తలపై బలమైన రక్తపు గాయం వద్ద గాయాలు చనిపోయిన ప్రదేశం పైన తన ఒంటిపై ఉన్న లుంగి చినిగి ఒక కొన ఫ్యానుకు కట్టడం వంటి పలు రకాలైన అనుమానాలు ఉండటంతో ఇది పథకం ప్రకారం కొందరు వ్యక్తులు కలిసి చేసిందా కోపం దేకంలో మత్తు పానీయానికి బానిసై చేయబడిందా అని అనేక రకాల సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ మనిషిని మనిషి చంపటం అత్యంత దారుణం. ఈ విషయంలో పోలీస్ వారు మాట్లాడుతూ మనిషి కోపద్రేకాలు లోనవ్వడం, మధు మాంసాలు మత్తు పానీయాలకు అలవాటు పడడం, అసాంఘిక కార్యకలాపాలు పాల్పంచుకోవడం, జూదాలు వంటి వాటికి బానిసైన వ్యక్తులలో చంపు కోటాలు జరుగుతుంటాయి. కనుక వాటి నుండి దూరంగా ఉండి సమాజంలో మంచి ప్రవర్తనతో ముందుకెళ్లినట్లయితే ఎలాంటి సంఘటనలు జరగవు అని పోలీసు వారు ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు.



## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు వై.యస్.ఆర్.సి.పి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు కిట్లు కోసం 20 మంది అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది. కంప్యూటర్ శిక్షణ కోసం 30 మంది అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది. ఉపాధులు కల్పించాలని 50 మంది అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. బస్సు పాస్లు 5, పింఛన్లు సమస్యపై 15 మంది అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని వైయస్ఆర్ సిపి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, మెప్మా ఎలీషా బాబు, ఆర్‌పిలు వైయస్ఆర్‌సిపి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా నాయకులు మార్కాపురం టౌన్ అధ్యక్షుడు నడికట్టు వెంకట రమణారెడ్డి, మార్కాపురం రూరల్ అధ్యక్షుడు ఎల్.శేఖర్, సురేంద్ర, వెంకటరామయ్య, వెంకటరమణ, అశోక్, బ్రహ్మానంద రెడ్డి, సుబ్బారెడ్డి, బాలచంద్రుడు, కరుణయ్య, ఆంజనేయులు, పీరా, ఇసాక్, నర్సయ్య, కాశీ తదితర నాయకులు పాల్గొన్నారని గోపాల్ రెడ్డి తెలిపారు.

## బిజెపి మండలపార్టీ అధ్యక్షుడిగా నల్లబోతుల వీరాంజి యాదవ్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండల బిజెపిపార్టీ అధ్యక్షుడుగా ఉన్నటువంటి నల్లబోతుల వీరాంజనేయ యాదవ్‌ను రెండోసారి కూడా మండల పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్రపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి ఆదేశాలతో ఒంగోలు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పి.వి.శివారెడ్డి చేతులు మీదుగా పార్టీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ధ్రువీకరణ పత్రాన్ని వీరాంజనేయ యాదవ్‌కు అందజేసినట్లు జిల్లా ఇంచార్జ్ రవిశంకర్ జిల్లా జనరల్ సెక్రెటరీ కొండ్రు పిచ్చయ్యలు విలేకరులకు తెలిపారు. రాష్ట్ర జిల్లా నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు తనకు రెండోసారి కూడా మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అందుకు వీరాంజనేయ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దాం

పర్చూరు, మేజర్‌న్యూస్: ముస్లీంలు వైసీపీ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించుకుని వాటిని పరిష్కరించుకునేందుకు ముస్లీంల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ముస్లీం మైనార్టీల నాయకులు ఆదివారం తెలిపారు. ఈ నెల 10వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు స్థానిక అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపం లో ముస్లీం ఆత్మీయ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మాజి శాసన మండలి ఛైర్మన్ షరీఫ్ మరియు బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావులు హాజరవుతారని వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ముస్లీం మైనార్టీలో అధిక సంఖ్యలో హాజరై ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

పొదిలి,మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక దర్శి రోడ్డులోని శ్రీకృష్ణ గోశాల నందు విశ్వబ్రాహ్మణ కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.విశ్వబ్రాహ్మణ వనభోజన కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా ప్రధానకార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,కల్లూరి సోమయ్య,ఆకుపాటి లక్ష్మణలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో పొండ్రి నాగేశ్వరరావు, నిమ్మల సూర్యం,కళ్యాణ్, వీరనారాయణ, కోటయ్య,విశ్వం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై ఫిర్యాదు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ భూమిని ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రగొండపాలెంనకు చెందిన కొందరు వ్యక్తులు త్రిపురాంతకం గ్రామపంచాయతీ రెవెన్యూపరిధిలోని సర్వేనెంబర్ 294/4లో గల భూమిని జెసిబితో పట్టపగలు చెట్లను తొలగించి చదును చేస్తుండగా సమాచారం తెలుసుకున్న స్థానిక విఆర్ఓ శివలింగయ్య స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్‌కు సమాచారం అందించారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు భూమి ఆక్రమణ చేసిన వారిపై విఆర్ఓ శివలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే జెసిబిని స్వాధీనం చేసుకొని ఆక్రమణకు పాల్పడిన వ్యక్తుల వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ విషయంపై సమగ్రమైన విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# ఘనంగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం కార్తీక వనభోజనాలు







మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్ల సంక్షేమం కోసం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఎప్పుడు ముందుంటుందని, రెడ్ల ఐక్యత కోసం కార్తీకమాస వనభోజన మహా సమ్మేళనాన్ని నిర్వహిం చామని ఆ సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి తెలిపారు.రెడ్ల సామాజిక వర్గంలో ఐక్యతను పెంపొందించి అందరిని ఒకటి చేసేందుకు ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలోని శ్రీ కాశినాయన ఆశ్రమం నందు రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవ మహా సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాప్ రెడ్డి, బిరు ప్రతాప్ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, రాష్ట్ర వైసీపీ నాయకులు వెన్న హనుమారెడ్డి, ఖుషి వైద్యశాల వైద్యులు డాక్టర్ రవీంద్రారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కార్తీక వనభోజనం మహోత్సవంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అమలక లక్ష్మీనారాయణ స్వామి కోలాట బృందం అధ్యక్షురాలు గుంటక వనజాక్షి, కొల్లి విజయలక్ష్మి కోలాట బృందం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆశ్రమంలోని కాశీ విశ్వేశ్వర స్వామి, అమ్మవారు కాశినాయనలను దర్శించుకొగా అర్చకులు దత్తమూర్తి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. వనభోజనాలలో పాల్గొనందుకు వచ్చిన దాదాపు 5వేల మంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు తగిన ఏర్పాట్లను చేశారు. మార్కాపురం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా రెడ్ల సామాజిక వర్గం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక వనభోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు అనాది నుండి రెడ్లు ఉపకారం చేసే వారే కానీ అపకారం చేసేవారు కాదని, పదిమందికి సహాయం చేయడంలో రెడ్లు ఎక్కడ ఉన్నా ముందుకు వస్తారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు శాలువతో సత్కరించి శ్రీ కాశినాయన ప్రతిమను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు కర్ణ నరసింహారెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, రామిరెడ్డి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎంఎం కొండయ్య సాయం

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని 8వ వార్డుకు చెందిన లింగాల రమేష్ ఇటీవల కార్పెంటర్ పని చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ రంపం ద్వారా తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ



మరణించాడు. విషయం తెలుసుకున్న ఎంఎం కొండయ్య బాధిత కుటుంబానికి తన వంతు సాయంగా నియోజకవర్గ నాయకులతో నగదు పంపించి రమేష్ కుటుంబ సభ్యులకు అందజేయించారు. ఎంఎం కొండయ్య ఇచ్చిన నగదును రమేష్ కుటుంబ సభ్యులకు అందజేసిన వారిలో డేటా నాగేశ్వరరావు, గజవల్లి శ్రీనివాసరావు, కోండ్రు రత్నబాబు, ఉసురుపాటి సురేష్, పులిపాటి శేఖర్, అనపర్తి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ ఉద్యమాలే కూనంనేని సాంబశివరావు ను గెలిపించాయి

కందుకూరు, మేజర్‌న్యూస్: దశాబ్దాల తరబడి ప్రజల పక్షాన ప్రజల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం ఉద్యమించిన కూనంనేని సాంబశివరావును ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం ఆనందకరమని సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి భూసి సురేష్ బాబు అన్నారు. సాంబశివరావుకు ప్రజల పక్షాన, కమ్యూనిస్టు శ్రేణుల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంబశివరావు తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా నే కాకుండా నిరంతరం తెలంగాణ కమ్యూనిస్టు ఉద్యమంలో తన వంతు నిరంతర గొంతుక వినిపించారని అన్నారు. విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ నాయకునిగా అనంతరం కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాల నాయకులుగా నిరంతరం ఉద్యమాలే ఊపిరిగా ప్రజల పక్షాన ముందుండి పోరాడారని ఆ పోరాటాల పంచమే అధికార బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన కోట్ల రూపాయలు నగదు వెదజల్లిన ప్రజలు సాంబశివరావు పక్షాన నిలచిభారీ మెజార్టీ అందించారని ఆయన అన్నారు.

## చీమకుర్తిలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చీమకుర్తి పట్టణంలోని పోలింగ్ బూతల వద్ద ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చీమకుర్తి తహశీల్‌దారు పిన్నిక మధుసూదనరావు పరిశీలించారు. పట్టణంలోని 8 నుంచి 27 పోలింగ్ కేంద్రాలను తహశీల్‌దారు పిన్నిక మధుసూదనరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్‌దారు మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో 2వ తేది ఫారమ్-6 (కొత్త ఓటుకు) - 77 దరఖాస్తులు, ఫారమ్-7 (తొలగింపుకు) - 24 దరఖాస్తులు, ఫారమ్-8 (సవరణలకు) - 97 దరఖాస్తులు, 3వ తేది ఫారమ్-6 - 108 దరఖాస్తులు, ఫారమ్-7 - 8 దరఖాస్తులు, ఫారమ్-8 - 108 దరఖాస్తులు నమోదు చేసుకున్నారన్నారు. 2023 జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్తగా ఓటు హక్కు పొందవచ్చునన్నారు.



## తెలంగాణలో సత్తా చాటిన కాంగ్రెస్

### - ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పగడాల రంగస్వామి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలంగాణలో ప్రజల పాలనకు పట్టం కట్టి దొరల పాలనకు మంగళం పాడారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ పగడాల రంగస్వామి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి, కెవిపి రామచంద్ర రావు, గిడుగు రుద్రరాజు ఛాంపియన్‌లుగా నిలిచి నాయకులను, కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ ను విజయ పదంలో నడిపించడం శుభపరిణామం అన్నారు! తెలంగాణలో దొరల అవినీతి కుటుంబ పాలనకు ప్రజలు విసిగి వేసారి "ప్రగతి భవన్ కోటలు బీటలు" వారేలా తీర్పునిచ్చారన్నారు. "కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని చేతల పార్టీ" అని ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న పూర్తి నమ్మకం విశ్వాసంతో బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు.



తెలంగాణలో నియంత, నిరంకుశ,కుటుంబ పాలనను అక్కడి ప్రజలు ఏ విధంగా తిరస్కరించారో అలాగే ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉన్న నాయకుల అవినీతి అక్రమాలను ప్రజలు ఎంతో సహనంతో విజ్ఞతతో గమనిస్తున్నారని ఎన్నికల సమయంలో తమ ఓటు ద్వారా ప్రతాపం చూపిస్తారన్న విషయాన్ని అధికారంలో ఉన్న నాయకులు గమనించాలన్నారు. "అధికారం అశాశ్వతం మనం చేసే మంచి పనులు శాశ్వతం" అన్న సత్యాన్ని గుర్తించాలని, అధికార దర్పంతో,అవినీతి సొమ్ముతో కుటుంబ పాలనతో విర్రవీగుతున్న నాయకులు తెలంగాణ ఎన్నికలను గుణపాఠంగా నేర్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 9వ తేదీ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేసి ప్రజల ఆశీస్సులతో పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రజారంజకమైన సుపరిపాలనను అందిస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ నిన్న కర్ణాటకలో నేడు తెలంగాణలో ఇప్పటికే తమిళనాడులో మిత్రపక్షంగా ప్రజల మన్ననలను పొందుతూ త్వరలో దక్షిణ భారతదేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుంటుందన్న ధీమాను వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో ఆదరించిన ప్రజలకు గెలిచిన అభ్యర్థులకు సహకరించిన కార్యకర్తలకు వెన్నంటే ఉండి ప్రోత్సహించిన హై కమాండ్ పెద్దలకు రంగస్వామి అభినందనలు తెలియజేశారు.

## బిజెపి విజయోత్సవ వేడుకలు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించడంతో ఆదివారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో మండల బిజెపి అధ్యక్షులు ఇండ్ల వెంకటసత్యం అధ్యక్షతన నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య సమక్షంలో విజయోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నాయకులు అభిమానులు మిఠాయిలు పంచిపెట్టి బాణసంచా కాల్చి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుని వైభవంగా విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని, రానున్న సాధారణ ఎన్నికల్లో కూడా బిజెపి ఘనవిజయం సాధిస్తుందని అందుకు ఉదాహరణ ఆదివారం



మూడురాష్ట్రాల్లో భారీమెజారిటీతో అధికారం చేపట్టినట్లు అదేవిధంగా తెలంగాణలో గణనీయంగా ఓట్లశాతం పెంచామని బిజెపి మీద ప్రజల విశ్వాసం విజయపథంలో నడిపించినట్లు అఖండ విజయం సాధించిన సందర్భంగా గులాములు సల్లుకొని, స్వీట్లు పంచి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవి రమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, జాజం చిన్న సుబ్బయ్య, పాశం రామకృష్ణ, చెన్నయ్య, సాయి, నవీన్, సంగిశెట్టి అనిల్, శివ, తోటప్రసాద్, కృష్ణ, దేవిశెట్టి పవన్, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన కార్యాలయం ప్రారంభం

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం అసెంబ్లీ స్థాయిలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలనను ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ఇన్చార్జి పునుగుల రవిశంకర్ చేశారు. ఈ సందర్భంగా పీవీ శివారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మొన్న జరిగిన ఎన్నికలలో ఐదు రాష్ట్రాలు పోటీ చేయగా మూడు రాష్ట్రాలను కైవసం చేసుకుందాని తెలియజేశారు. మన ఆంధ్రప్రదేశ్లో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పివి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిచ్చయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మొర్రి బోయిన చిన్నయ్య, సీనియర్ నాయకులు పైడిమర్రి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు పైడిమర్రి రామచంద్ర, మండల అధ్యక్షులు





సైక్యం శివప్రసాద్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ కడియం రామయ్య యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు మద్దెల లక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మిరియాల వాసవి, బిజెపి అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగరి సత్యనారాయణ, బొచ్చు లక్ష్మారెడ్డి, పెద్దారవీడు మండల అధ్యక్షులు బొచ్చు కోటి రెడ్డి, దోర్నాల మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, పలువురు జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కంభం వెంకట రమణ రావు, బిజెపి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సెంటర్ గవర్నమెంట్ పేద ప్రజలకు చేపట్టిన 18 రకాల స్కీం పథకాలను గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వావిలేటిపాడు, జరుగుమల్లి గ్రామాల్లో వికాసి భారత సంకల్ప యాత్ర కార్యక్రమం ఇన్చార్జ్ ఎంపీడీవో పి.రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లం నిర్మల సత్యనారాయణ పాల్గొన్నారు తొలుత భారతదేశ నరేంద్ర మోడీ చేపడుతున్న స్కీం పథకాలు గ్రామంలోని వీధుల్లో తిరిగి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం 18 రకాలు వచ్చినాయిని వాటిని గ్రామాలలో పేద ప్రజలకు అందించడం జరిగిందని ఈ సెంటర్ గవర్నమెంట్ ఇచ్చిన తర్వాత ప్రధానంగా తాగునీరు, సైడ్ కాలువలు, పొదుపు మహిళలు, రైతన్నలకు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు వాటర్ స్కీం ద్వారా లాంటి స్కీం ప్రజలకు అందించడం నరేంద్ర మోడీ సాధ్యపడిందని మరోసారి గుర్తు చేశారు. రేషన్ బియ్యం కూడా సెంట్రల్



గవర్నమెంట్ ద్వారానే ప్రజలకు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముందు జాగ్రత్త ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మన సెంట్రల్ గవర్నమెంట్ నుంచి భారతదేశపు ఇప్పటివరకు ఏ ఏ స్కీముల ద్వారా ప్రజలకు అందాయా వాటిని గ్రామాలకు వెళ్లి లైవ్ ద్వారా అప్పట్లో ఇప్పటి తేడా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారి ఎం.అంజలీదేవి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె.రమేష్ బాబు, వావిలేటిపాడు సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, మాజీ ఉపసర్పంచ్ పాలేటి రవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శులు బ్రహ్మయ్య, షేక్ షఫీ కిషోర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి అభివృద్ధికి చేయూత ఇవ్వాలి

### వైభవంగా కాకతీయ కార్తీకవన భోజనాలు

దర్శి మేజర్ న్యూస్. సమాజం లో ప్రతి ఒక్కరి అభివృద్ధి కి చేయూత నివ్వాలని, కమ్మ సోదర సోదరి మణులు సమాజ సేవలో పాలు పంచుకొని సంఘం కు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సభలో పాల్గొన్న వక్తలు కోరారు. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం రవ్వరం లోని కొండా గురునాదం స్వామి సన్నిధిలో గల కమ్మ సత్రం లో దర్శి నియోజకవర్గం కాకతీయ కమ్మ వారి కార్తీక వానబోజన్మహొత్సవం ఆదివారం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగాలు కు, సీనియర్ సిటిజెన్ లకు సన్మానం కార్యక్రమం జరిగింది. సమాజ అభివృద్ధి కి నిత్యం కృషి చేసే కమ్మ కులం పై కొందరు అసత్య ప్రచారం లు చేస్తున్నారని ఇటువంటి మానుకోవాలి అని అన్నారు. కావాలనే కమ్మ కులానికి చెందిన పలువురు ఉద్యోగాలు ను ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని, ఇటువంటి చర్యలు మానుకోవాలని, కమ్మ కులం పార్టీ లకు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పని చేసే కులం కమ్మ కులామన్నారు. కార్యక్రమం నకు ముందుగా ఎన్టీయర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళ అర్పించారు. అనంతరం సంస్కతిక కార్యక్రమం లను ఏర్పాటు చేశారు.





## పీసీసీ అధ్యక్షుడు ని కలసిన యువత అధ్యక్షులు

ముండ్లమూరు మేజర్ న్యూస్. తెలంగాణ రాష్ట్ర పి. సి. సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ని తెలుగు యువత నాయకులు, ప్రైవేట్ లెక్చరర్ ల సంఘము నాయకులు పరుచూరి సురేష్ బాబు కలిశారు. తెలంగాణ శాసన సభ ఫలితలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుబి మోగించింది. ఆ సందర్భంగా రేవంత్ రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే అందచేసి శాలువా తో సన్మానించారు. ముఖ్యమంత్రి గా బాధ్యత లు చేపట్టి యువత కు ఆదర్శం గా నిలవాలి అని కోరారు.



## పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన తహసీల్దార్

ముండ్లమూరు మేజర్ న్యూస్. రాష్ట ఎన్నికల కమిషన్ శని, ఆదివారం లలో ఓటర్ స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తహసీల్దార్ మహమ్మద్ నయీమ్ పలు పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. ఎవరైనా ఉదేశ్యం పూర్వకంగా తొలగింపులు కు గాని చేర్పులు కు 5కి మించి దరఖాస్తు చేసినట్లు అయితే వాటి పై విచారించి తప్పు అని తెలితే వారి పై చట్ట పర ము గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ స్టేషన్ లు పరిశీలించి బి. ఎల్. ఓ, సూపర్ వైజార్ల కు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.



## మిచాంగ్ తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ మలిక గర్గ్ -



ఒంగోలు, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ హెచ్చరించారు. తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైందని, ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో ఈదురు గాలులకు రోడ్లపై విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించడం, ట్రాఫిక్‌ను మరలించి ప్రయాణాలకు అంతరాయం కలగకుండా చేయడం, ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని, ప్రయాణించేందుకు అనువుకాని మార్గాల్లో, నీట మునిగిన రహదారుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి రహదారులను మూసివేయాలని, ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్, రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా ఆయా ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు లేక తుఫాన్ షెల్టర్ లకు వెళ్ళాలని, సైక్లోన్ దృష్ట్యా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, సముద్ర తీర బీచ్‌ల వద్దకు పర్యాటకులు, కార్తీకమాసం పురస్కరించుకొని (సోమవారం) జిల్లాలో సముద్ర స్నానాన్ని ఆచరించే భక్తులు తుపాను కారణంగా వెళ్ళరాదని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.







## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు**

**లబ్దిదారులకు ట్రై సైకిళ్ళు, వీల్‌చైర్స్, కుట్టు మిషన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వము సకల సౌకర్యాలు కల్పిస్తుందని ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులుకు సూచించారు. ఆదివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన నిర్వహించారు. ప్రకాశం భవనంలో అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ వెంకాయమ్మతో పాటు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌లు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమం ప్రారంభించారు.

అనంతరం బూచేపల్లి వెంకా యమ్మ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. సభాధ్యక్షురాలు జీ.అర్చన, మెప్మాపిడి రవి కుమార్, లీడ్ బాంక్ మేనేజర్, మైనారిటి కార్పోరేషన్ ఎక్జిక్యూటివ్ డైరక్టర్ ధనలక్ష్మి తదితరులు ఆయా శాఖల దివ్యాంగుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. దివ్యాంగులనాయకులు శ్రీనివాసరెడ్డి, రాజయ్య, శివక్రిష్ణ రెడ్డి, రాజేంద్ర తదితరులు మాట్లాడుతూ పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. వీటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా సంబం ధిత అధికారులకు సూచించారు. 8మంది దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగ నియమాక ఉత్తర్వులను అందచేశారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఇటీవల ఒంగోలులో నిర్వహించిన పరుగుపందెం, చదరంగము, క్రికెట్, క్యారేమ్స్ తదితర క్రీడలలో 200 మంది విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. 8మంది దివ్యాంగులకు ఒక్కొక్క ట్రైసైకల్ విలువ రూ 6500లు చొప్పున రూ 52 వేలు విలువ గల ఎనిమిది ట్రై సైకళ్ళు, ఒక్కొక్కటి రూ 8 వేలు విలువ చొప్పున రూ.24 వేలు విలువగల గల మూడు వీల్ చైర్స్‌ను లబ్దిదారులకు అందచేశారు. సౌర్య తేజ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ మైనంపాడు నివాసి హరి ప్రసాద్ 5గురు బధిరుల మహిళలకు జీవనోపాధి నిమిత్తము ఒక్కక్కటి రూ.7వేలు చొప్పున రూ 35వేలు విలువ గల కుట్టు మిషన్‌లను దివ్యాంగులకు అందచేశారు.

## కమిషనర్ విస్తృత పర్యటన

**తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన చెట్లు, రోడ్లపై నిలిచి వర్షపు**

**జేసిబిలతో రోడ్లపై చెట్లు తొలగింపు, పనులను పర్యవేక్షించిన కమిషర్ వెంకటేశ్వర్లు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర కమిషన్ వెంకటేశ్వర్లు ఒంగోలు నగరంలో విస్తృతంగా పర్యటించారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఒంగోలులో వర్షంతో కూడిన గాలులు వీయడంతో చెట్లు రోడ్లపై పడ్డాయి. వర్షపు నీరు రహదారులపై నిలిచాయి. శివారు ప్రాంతాల్లో రోడ్లు చిత్తడిగా మారాయి. ఆయా ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. రోడ్ల పై వర్షపు నీరు నిలవకుండా కాలువలలోకి తరలించే చర్యలు చేపట్టారు. మురుగు నీరు ఎక్కడ నిలవకుండా ప్రధాన కాలువల ద్వారా పోతురాజు కాలువలో కలిసే విధంగా చూడాలని ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. గాలులకు రోడ్ల పై కాలువలకు అడ్డుగా పడిన చెట్లను జెసిబి సహాయంతో తొలిగించారు. వెంకటేశ్వర కాలనీ, చైతన్య కాలేజ, పేర్నమిట్ట, బలరాం కాలనీ, పోతురాజు కాలువ, రిమ్స్ కాలేజి ఎదురు కాలువలను దగ్గరుండి శుభ్రం చేయించారు. ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటే టోల్ ఫ్రీ నెంబర్ 08592 227799నకు ఫోన్ కాల్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో ఒంగోలు శ్రీగిరి ఆలయ నిర్వాహకుల ప్రత్యేక పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా ఆదివారం ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదాద్రి (యాదగిరి గుట్ట) శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయడంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీగిరి ఆలయ ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులకు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. మున్సిపాలిటీలోని 4వ సచివాలయం పరిధి మాచవరంలో కౌన్సిలర్ పి.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ సీఎం డాక్టర్,వై,యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, గ్రామంలో ఇల్లు, ఇళు తిరుగుతూ జగనన్న మంజూరు చేసిన పథకాలు గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, రంగనాయకులు రెడ్డి, వైసీపి మండల కన్వీనర్ సంగు సుబ్బారెడ్డి, రామనబోయిన శ్రీనివాస్, కమీషనర్ డివిఎస్ నారాయణరావు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీరాం సతీష్, దేవరాజ్, ఎస్.నరసారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, నక్కా రామకృష్ణ, లింకన్, ఖాజా, దాసరి మురళి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే భవిత, బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీలో గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పెరపాలెం గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరైనారు. ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైకాపా అరాచక పాలనతో ఎదురవుతున్న ఇబ్బందులు వివరించారు. రాష్ట్రం బాగు పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. తెదేపా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల నాయకులు, గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ నూతన సిఎం రేవంత్‌రెడ్డికు శుభాకాక్షలు తెలిపిన చల్లా శ్రీనివాసరావు



సూర్యప్రతినిధి, ఒంగోలు: తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్‌రెడ్డిని ఒంగోలు డెయిరీ మాజీ చైర్మెన్, టిడిపి రాష్ట్ర నాయకులు చల్లా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం దుశ్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి ఛైర్మన్, ప్రజాప్రతినిధులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండలంలోని చెన్నపు నాయునిపల్లె గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు కుమారుడు నవీన్ యాదవ్ తేజస్వినిల వివాహ రిసెప్షన్



వేడుకల్లో జిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి (బన్నీ), జడ్పీటీసిలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, దద్దాల నారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణి

పొదిలి,మేజర్‌న్యూస్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సంధర్భంగా ఆదివారం స్థానిక నిర్మమహేశ్వర స్వామి ఆలయంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ 10 మంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేశారు.నిత్యవసర సరుకులకు



అవసరమైన విరాళాన్ని కల్లం వెంకట సుబ్బారెడ్డి,పయ్యావుల మహేష్‌బాబు, రావూరి చెంచయ్య,ముప్వల పార్ధసారధి,షేక్ నూర్జహాన్‌బేగం,పడిగపాటి బిక్షాల్‌రెడ్డి,బండి ఓబులరెడ్డి,దోసపాటి నరసింహారావు,చల్లా రాఘవరెడ్డి,కంచాని సురేష్‌లు అందించారు.కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు



కాటూరి పెద్దబాబు,యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,శ్రావణి వెంకటేశ్వర్లు, గూడూరి వినోద్,తానికొండ వెంకట్రావ్,ఆవులూరి యలమంద,యక్కలి శేషగిరిరావు,సోమిశెట్టి చిరంజీవి,షేక్ యాసిన్,రోటి యస్దానీ,ఎద్దు నగేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా మానవత స్వచ్ఛంద సంస్థకు దివ్యాంగుల యూనియన్ తరపున నరసింహారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కనిపించని వికలాంగ దినోత్సవ వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి ఏడాది డిసెంబర్ నెలలో మూడో తేదీన వికలాంగులకు దినోత్సవం సందర్భంగా జరుగుమల్లిలో వారి కార్యాలయంలో ఈ వేడుకలు ప్రతి ఏడాది నిర్వహిస్తూ ఉండేది అయితే ఆదివారం నిర్వహించవలసిన వికలాంగుల దినోత్సవం వేడుకలు కంటికి దూరంలో కనిపించక పోయింది. ప్రతి సంవత్సరం వికలాంగ దినోత్సవంకు మండలంకు వీటికి బడ్జెట్ కేటాయిస్తారు వచ్చిన బడ్జెట్‌తో వికలాంగుల పిల్లలకు ఆట పాటల పోటీలు నిర్వహించి వికలాంగుల దినోత్సవం వారికి బహుమతులు పంపిణీ కార్యక్రమం చేపడతారు. అయితే ఈ ఏడాది బడ్జెట్ రాకపోవడంతో వికలాంగుల దినోత్సవం చేసే నాధుడు కరువయ్యారు ప్రతి సంవత్సరం వికలాంగుల దినోత్సవం ఘనంగా జరపాల్సిన కార్యక్రమం శనివారం వికలాంగుల కార్యాలయం తలుపులు మూతబడి ఉన్నాయి. వికలాంగుల పిల్లల తల్లిదండ్రులకు ఆదివారం వికలాంగ దినోత్సవం జరపటం లేదని ముందుగానే సమాచారం ఇచ్చారా అందువల్ల ఇక్కడికి ఎవరూ రాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఏది ఏమైనప్పటికీ వికలాంగుల దినోత్సవం జరపకపోవడం విడ్డూరంగా ఉంది.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం

**- నిరాశ్రయులైన బాధితులు, పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**





బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలోని యస్.టి. కాలనీలో యాకసిరి మహేష్ పూరిగుడిసె షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసెకు నిప్పంటుకుని గురువారం ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. ఆదివారం అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఘటనా స్థలం వద్ద నుండే ఎమ్మెల్యే గృహనిర్మాణ, రెవెన్యూ అధికారులతో చరవాణిలో మాట్లాడుతూ రెక్కాడితే కానీ ఆరోజు డొక్కాడని నిరుపేద కుటుంబం సర్వం కోల్పోవడం చాలా బాధా కరమన్నారు.

ప్రమాదం జరిగి రెండు రోజులు కావస్తున్నా బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం జాప్యం చేయడం సమంజసం కాదని అన్నారు. తక్షణ సహాయం కింద బాధిత కుటుంబానికి 25 వేల రూపాయల నగదుతోపాటు బట్టలు, వంటపాత్రలు, నిత్యావసర వస్తువులు అందజేయాలని కోరారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పి.ఎం.ఏవై) పథకం ద్వారా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వమే పక్కాగృహాన్ని నిర్మించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఎం ఒంగోలు నగర, చీమకుర్తి పట్టణ కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ పట్టణ సంస్కరణల వలన పేదలకు మధ్యతరగతి ప్రజలకు నష్టం జరుగుతుంది, సంస్కరణ పేరుతో ప్రజలపై చెత్త సేకరణ పన్నులు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఇంటి పన్నులు పెంపుదల పౌరసేవలకు రుసుము వసూలు చేయుట జరుగుతుంది. ప్రతి సేవకు పన్ను వసూలు చేసే విధానాన్ని వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. సంస్కరణ వలన కార్పొరేట్ సంస్థలకు కాంట్రాక్టర్లకు లాభం తప్ప ప్రజలకు ఉపయోగపడటం లేదన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలో ఇళ్ల స్థలాలు పట్టాల టిడ్కో ఇళ్ళు సమస్య, పోతురాజు కాలువ ఆధునికరణ సమస్య ప్రతిరోజు మంచినీళ్లు ఇచ్చే సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిష్కరించకపోతే ప్రజలను కూడగట్టి ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీలు విపరీతంగా పెంచుతుంది ప్రజలపై భారాలు మోపుతుందన్నారు .ఈ భారాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తారని తెలిపారు. ఈ




కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూసపాటివెంకటరావు, బంకా సుబ్బారావు నగర కమిటీ సభ్యులు యస్. డి హుస్సేన్, మహేష్, అత్తంటి శ్రీనివాసులు, ధారా వెంకటేశ్వర్లు, ఎస్కే హరికృష్ణ, కొర్నెపాటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన తొట్టెంపూడి

కందుకూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా సింగర పాలెం గ్రామానికి చెందిన చాగం రమణయ్య కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా రూ, 1,20,000, శ్రీరంగ రాజపురం గ్రామానికి చెందిన పూనూరు ప్రభాకర్ రెడ్డి కు



రూ.80,000 చెక్కులను జడ్పిటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా తొట్టెంపూడి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం చెందిన పేదలు అనారోగ్యం బారిన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో ముఖ్యమంత్రి,శాసనసభ్యులు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

**- వాహనాచోదకులకు ఇక్కట్లు**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో కులుస్తున్న వర్షం ఎడతెరిపి లేకుండా పడటంతో వర్షపు నీరు రోడ్లమీదకి పాకినాయి రోడ్ అంతా గుంతలమయం అవటంతో వాన చోదకులకు వారి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి చోటుచేసుకుంది ఆర్‌ఎంపీ రోడ్‌లో అంత గుంతలమయం అయినప్పటికీ పలుసార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయినాయని వానచోదకులు అంటున్నారు. పడే అవస్థలు అంతా ఇంతా కాదు ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలమైన ఆర్‌ఎంపీ రోడ్లను హనుమంతుని చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న అవసరం ఎంతైనా ఉంది వర్షపు నీరు సైడు కాలువలు లేకపోవడంతో రోడ్డు మీదకు చేరాయి.

